

# శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు

**గౌరవ ముఖ్యమంత్రి**

**తెలంగాణ**

## ప్రవేశ విధానం మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

- అభ్యాసకులు AI సెంటర్‌లో ఏ విధమైన చెల్లింపులు చేయనవసరం లేదు. ప్రాస్పెక్టస్ జాగ్రత్తగా చదవాలి. అన్ని విధాల అర్హులైతే అప్లికేషన్‌లోని Appendix -A/B ను పూర్తి చేయాలి.
- పూర్తి చేసిన అప్లికేషన్ ఫారమును, జనన ధృవీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికేట్, కుల ధృవీకరణ పత్రం (ఫీజు రాయితీ/మినహాయింపు వర్తించే వారికి) నివాస ధృవీకరణ పత్రం (ఇతర రాష్ట్రాల/దేశాల అభ్యర్థులకు మాత్రమే), అశక్తత ధృవీకరణ పత్రం మొదలైన వాటితో కలిపి స్టడీ సెంటర్‌లో సమర్పించాలి.
- TG Online కేంద్రాల ద్వారా నిర్ణీత ఫీజు (రిజిస్ట్రేషన్ ఫీజు మరియు అడ్మిషన్ ఫీజు) చెల్లించాలి. అభ్యాసకులు వ్యక్తిగత కాపీనీ తమ దగ్గరే పెట్టుకోవాలి.

  సంబంధిత వివరాలను అభ్యాసకులు మీ సేవ కేంద్రాల ద్వారా ఆన్‌లైన్ రిజిష్టర్ చేయాలి. సర్వీస్ ఛార్జి రూ॥ 30/– చెల్లించాలి.
- స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ అభ్యాసకుల అర్హతల వివరాలతో సంతృప్తిపడిన తర్వాత అప్లికేషన్ ఫారంపై సంతకం చేసి స్టాంపు (సీలు) వేయాలి.
- అభ్యాసకుని ఫోటో మరియు సంతకాన్ని స్కాన్‌చేసి అప్లికేషన్‌ను అప్‌లోడ్ చేయాలి.
- ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కోఆర్డినేటర్ అప్లికేషన్ ప్రింట్ అవుట్ కాపీని సంబంధిత పత్రాలతో కలిపి అందజేయాలి. ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ నిర్ణయించిన తేదీలోపు జరగాలి.
- ఆన్‌లైన్ అప్లికేషన్ ఫారం యొక్క ప్రింట్ అవుట్ కాపీని, సంబంధిత ధృవీకరణ పత్రాలను జతజేస్తూ, జిల్లా సమన్వయకర్త (District Coordinator) అడ్మిషన్ తేదీ పూర్తయిన వారంలోపు AI కోఆర్డినేటర్ సమర్పించాలి.
- అసంపూర్ణంగా ఉన్న అప్లికేషన్ ఫారం, అభ్యాసకుని ఫోటో మరియు సంతకం లేని అప్లికేషన్ ఫారంలు తిరస్కరించబడతాయి. మీ సేవలో ఆన్‌లైన్ చేయడంతోనే మీ నమోదు ధృవీకరించినట్లు కాదు.
- జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా నియమించబడిన అడ్మిషన్ కమిటీ మీ అప్లికేషన్ ఫారాలను పరిశీలించి మీ ప్రవేశాన్ని నిర్ధారణ చేస్తుంది.
- ప్రతి అభ్యాసకునికి ఇవ్వబడిన అడ్మిషన్ క్రమసంఖ్య, భవిష్యత్ కరస్పాండెంట్స్ కోసం రికార్డు చేయాలి.

## PROSPECTUS 2026-27

### 1. OTR & ప్రవేశానికి దరఖాస్తు



తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటి (TOSS) వెబ్‌సైట్‌ను సందర్శించి OTR నమోదు (One-Time Registration) నమోదు పూర్తి చేయండి. తర్వాత మీ కోర్సు (ఎస్.ఎస్.సి. లేదా ఇంటర్మీడియట్) ఎంచుకోండి. ప్రోస్పెక్టస్‌లో, వెబ్‌సైట్‌లో పేర్కొన్న 5 సబ్జెక్టులను ఎంపిక చేయండి. మీకు సమీపంలోని గుర్తింపు పొందిన అధ్యయన కేంద్రం AI ను ఎంచుకొని అడ్మిషన్ పొందండి.



### 2. ఫీజు చెల్లింపు & దరఖాస్తు సమర్పణ

ప్రవేశ రుసుమును TOSS వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించండి. ఆ తర్వాత దరఖాస్తు ప్రతిని ప్రింట్ తీసుకుని, మీరు ఎంపిక చేసుకున్న AI అధ్యయన కేంద్రంలో సమర్పించి ప్రవేశ ప్రక్రియను పూర్తి చేయండి.

### 3. ఐడి & పాఠ్యపుస్తకాలు పొందడం



AI అధ్యయన కేంద్రంలో దరఖాస్తు సమర్పించిన తర్వాత, మీకు ప్రవేశ గుర్తింపు సంఖ్య (Admission ID) ఇవ్వబడుతుంది. అలాగే పాఠ్యపుస్తకాలు కూడా అధ్యయన కేంద్రంలోనే అందజేయబడతాయి.




### 4. పరీక్ష ఫీజులు చెల్లించండి & పరీక్షలు రాయండి

TOSS వెబ్‌సైట్ లోకి లాగిన్ అయి మీరు ఎంచుకున్న సబ్జెక్టులకు పరీక్ష ఫీజు చెల్లించండి. చెల్లింపు ధ్రువీకరించబడిన తర్వాత మీకు కేటాయించిన పరీక్షా కేంద్రంలో పరీక్షలకు హాజరుకావచ్చు.

### 5. తిరిగి వచ్చే అభ్యాసకులు (Returning Learners)




ఒకవేళ మీరు ప్రవేశం పొందిన తేదీ నుండి 5 సంవత్సరాల లోపు తిరిగి పరీక్షలు రాయాలనుకుంటే, మళ్లీ నమోదు చేయాల్సిన అవసరం లేదు. నేరుగా TOSS వెబ్‌సైట్‌లో పరీక్షా రుసుము చెల్లించి పరీక్షలకు హాజరుకావచ్చు. 5 సంవత్సరాలకు మించి గడిచినట్లయితే, మళ్లీ OTR ద్వారా కొత్తగా నమోదు చేసుకోవాలి. రెండు సందర్భాలలోనూ, గతంలో ఉత్తీర్ణులైన గరిష్టంగా రెండు సబ్జెక్టులకు క్రెడిట్ బదిలీ సౌకర్యం అందుబాటులో ఉంటుంది.

# తెలంగాణ ఓపెన్ స్కూల్

తెలంగాణా సార్వత్రిక విద్యాపీఠాన్ని ఎందుకు ఎంపిక చేసుకోవాలి!

**1. అభ్యసన స్వేచ్ఛ (Freedome to Learn)**

తెలంగాణ ఓపెన్‌స్కూల్ "అందరికి విద్య" అనే సూత్రాన్ని అనుసరిస్తూ అభ్యాసకులకు అభ్యసనలో పూర్తి స్వేచ్ఛను కల్పిస్తుంది. అనగా ఏమి నేర్చుకోవాలి? ఎలా నేర్చుకోవాలి? నేర్చుకోవడంలో సోపానాలు, నేర్చుకున్న జ్ఞానం ఎలా సొంతం చేసుకోవాలి? అనే వాటిలో స్వేచ్ఛ అన్నమాట. పరీక్షలకు ఎప్పుడు సిద్ధం కావాలి అనే అంశాలపై అభ్యాసకులకు సంపూర్ణ స్వేచ్ఛను కల్పిస్తుంది.

**2. వెసులుబాటు (Flexibility)**

అభ్యాసకులకు క్రింది అంశాలలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎన్నో సౌకర్యాలు కల్పిస్తుంది

విషయాల ఎంపిక **(Choice of Subjects)**

పట్టికల్లో పొందుపర్చిన విషయాల (సబ్జెక్టు) ఎంపికలో అభ్యాసకులకు పూర్తి స్వేచ్ఛ కల్పించబడింది.

**(ఎ) ప్రవేశం (Admission)**

అక్రిడిటెట్ ఇనిస్టిట్యూషన్ ఉన్న ఉన్నత పాఠశాల/జూనియర్ కళాశాల ద్వారా మీరు ఎంపిక చేసుకున్న తెలంగాణ ఓపెన్ స్కూల్ కోర్సులో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రవేశం కల్పించబడుతుంది. ఇంటర్మీడియట్‌లో సైన్సు గ్రూపులో ప్రవేశం పొందగోరేవారు సైన్స్ జూనియర్ కళాశాలల్లో మాత్రమే నమోదు చేసుకొనవలెను.

**(బి) పరీక్షలు (Examination)**

తెలంగాణ ఓపెన్ స్కూల్ నిర్వహించే కోర్సుల్లో పబ్లిక్ పరీక్షలు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించబడతాయి.

ఐదు సంవత్సరాలలో తొమ్మిది పర్యాయాలు పరీక్షకు హాజరయ్యే అవకాశం ఉంది.

మీరు ప్రవేశం పొందిన విద్యా సంవత్సరం మాత్రం విద్యా సంవత్సరం పూర్తైన తర్వాతనే మొదటి పరీక్షకు హాజరు కావల్సి ఉంటుంది.

**3. కాలానుగుణమైనది (Relevant Course)**

తెలంగాణ ఓపెన్ స్కూల్ అభ్యాసకుని నిత్య జీవితానికి ఉపయోగపడే విధంగా కాలానుగుణమైన విద్యా విషయక మరియు వృత్తి విద్యా సంబంధమైన కోర్సులను అభ్యసించేలా ప్రవేశపెట్టడం జరిగింది. దీని ద్వారా ఉన్నత చదువులకు, వృత్తి విద్యా కోర్సులకు వెళ్ళే అర్హత కూడా కల్పించబడుతుంది.

**4. మార్కుల బదలాయింపు (Transfer of Credit)**

**(ఎ) పదవతరగతి (ఎస్.ఎస్.సి) :**

భారతదేశంలోని గుర్తించబడిన సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డ్ ద్వారా గానీ లేదా ఇతర రాష్ట్రాల ఓపెన్ స్కూలు ద్వారా గానీ గతంలో సాధారణ పరీక్షలు రాసి, అనుత్తీర్ణులైన విద్యార్థులు సైతం ఆయా పరీక్షల్లో పాసైన ఏవేని రెండు సబ్జెక్టులను ఓపెన్ స్కూల్ కోర్సుకు బదిలీ చేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. వివరాలు ఈ ప్రాస్పెక్టర్‌లోని సెక్షన్ 2.3లో ఇవ్వబడ్డాయి.

**(బి) ఇంటర్మీడియట్ :**

బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ (2 సం.లు) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ / ఇతర రాష్ట్ర ప్రభుత్వాలచే గుర్తించబడిన బోర్డులు / నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ / ఇతర రాష్ట్రాల ఓపెన్ స్కూల్ ద్వారా ఇంటర్ పరీక్షలు రాసి అనుత్తీర్ణులైన విద్యార్థులు ఆయా

పరీక్షలలో పాసైన ఏవేని రెండు సబ్జెక్టులను ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ కోర్సుకు బదిలిచేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. వివరాలు ఈ ప్రాస్పెక్టస్‌లోని సెక్షన్ 2.3లో ఇవ్వబడ్డాయి.

**5. పున: ప్రవేశము :**

తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ప్రవేశించి ఐదు (5) సంవత్సరాల కాలంలో కోర్సు పూర్తిచేసుకోని వారు మరోసారి అడ్మిషన్ పొందుటకు అవకాశం కలదు. ఉత్తీర్ణత పొందిన నాలుగు(4) సబ్జెక్టుల వరకు గత పది(10) సంవత్సరాల కాలంలో ఉత్తీర్ణులైనప్పటికీ వాటిని బదలాయించుకొనే అవకాశం కలదు. ఇట్టి రీ అడ్మిషన్ పొందుటకు ప్రస్తుతం ఐదు(5) సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారు మాత్రమే అర్హులు.

ఇతర రాష్ట్రప్రభుత్వాలచే గుర్తించబడిన బోర్డులో లేదా ఇతర రాష్ట్రాల ఓపెన్ స్కూల్ ద్వారాఎస్.ఎస్.సి/ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి అనుఉత్తీర్ణులైన విద్యార్థులు గత ఐదు (5) సంవత్సరాల కాలంలోఆయా పరీక్షలలో పాసైన ఏవేని రెండు సబ్జెక్టులను ఎస్.ఎస్.సి/ఇంటర్మీడియట్‌లో ఓపెన్ స్కూల్‌కోర్సుకు బదిలీ చేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. వివరాలు సెక్షన్ 2లో ఇవ్వబడ్డాయి.

**6. గుర్తింపు పొందిన గుణాత్మక విద్య (Recognized Quality Education)**

గుణాత్మక విద్యను అందించడానికి తెలంగాణ ఓపెన్ స్కూల్‌కు అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టింది. నియత పాఠశాలలో పదవ తరగతికి సమానమైన ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలు నిర్వహించి, ఉత్తీర్ణత సర్టిఫికెట్స్ ప్రధానం చేయుటకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ ఓపెన్ స్కూల్‌కు సంపూర్ణ అధికారాన్ని G.O.Rt. No. 723 తేది. 27.09.2008 ద్వారా కల్పించింది. నియత విద్యా విధానంలో ఇంటర్మీడియట్‌కు సమానమైన ఇంటర్మీడియట్ స్థాయి పబ్లిక్ పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత సర్టిఫికేట్స్ ప్రధానం చేయుటకు ప్రభుత్వం G.O.Ms. No. 170, తేది. 04-09-2010 Higher Education (IE-IT) Department ద్వారా తెలంగాణ ఓపెన్ స్కూల్‌కు సంపూర్ణ అధికారాన్ని కల్పించింది. ఈ కోర్సులకు COBSE, MHRD, Dept. of Personal Training, Govt. of India వారి గుర్తింపు కలదు.

# విషయ సూచిక

**1. సార్వత్రిక విద్యా పీఠం (ఓపెన్ స్కూల్) విభిన్నమైన పాఠశాల విద్యా వ్యవస్థ**

1.1 తెలంగాణ ఓపెన్ స్కూల్ లక్షణాలు – వెసులుబాట్లు

1.2 ఏదేని ఇతర బోర్డుల ద్వారా ఉత్తీర్ణత సర్టిఫికెట్ కలిగియున్న వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ అదే కోర్సులో నమోదుకు అర్హత లేదు.

1.3 అధ్యయన ప్రణాళిక – ఎస్.ఎస్.సి./ఇంటర్మీడియట్

**2. ప్రవేశం 2026–2027**

2.1 ప్రవేశ పద్ధతులు

2.2 ప్రవేశానికి అవసరమైన అంశాలు

2.3 గుర్తించబడిన బోర్డుల జాబితా

2.4 మార్కుల బదలాయింపు (Transfer of Credit (TOC))

2.5 అడ్మిషన్ ఫీజు వివరాలు

2.6 అడ్మిషన్ ఫీజు ఎలా చెల్లించాలి

2.7 అడ్మిషన్ ధృవీకరణ

2.7.1 ఎస్.ఎస్.సి./ఇంటర్మీడియట్ ప్రవేశ విధానం మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

2.7.2 ఎస్.ఎస్.సి./ఇంటర్మీడియట్ అడ్మిషన్ ధృవీకరణ

2.8 అడ్మిషన్ పొందిన పిదప కల్పించే ఇతర సౌకర్యాలు

2.9 అక్రిడిటెట్ ఇనిస్టిట్యూట్ కల్పించే సేవలు (Study Centre)

**3. తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో విద్యాబోధన ప్రక్రియ**

3.1 స్వయం అధ్యయన సామాగ్రి (Self Learning Material)

3.2 ముఖాముఖి తరగతులు ఆఫ్‌లైన్ ద్వారా నిర్వహించబడును.

3.2(ఎ) పి.సి.పి. షెడ్యూల్డ్ – ఎస్.ఎస్.సి. / ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)

3.3 ట్యూటర్ మార్క్డ్ అసైన్‌మెంట్లు

**4. వృత్తి విద్యాకోర్సులు**

4.1 కోర్సుల వివరాల పట్టిక

4.1 (ఎ) SSC (Group - C) 4.1(బి) ఇంటర్మీడియట్ (Group - C)

**5. పరీక్షల ప్రక్రియ మరియు మూల్యాంకనము**

5.1 పబ్లిక్ పరీక్షలు

5.2 క్రెడిట్ అక్యుమిలేషన్ (Credit Accumulation)

5.3 మార్కులను మెరుగుపర్చుకోవడం (Improvement of Performance)

5.4 మార్కులు మరియు సర్టిఫికెట్ల జారీ

5.5 పరీక్ష ఫీజుల వివరాలు

5.6 సూచిక

5.7 సర్టిఫికెట్ పొందే విధానం

5.8 జవాబు పత్రాల పున:గణన

5.9 జవాబుపత్రాల పున:పరిశీలన

5.10 అక్రమ పద్ధతులు

5.11 విద్యాప్రమాణము, (తెలంగాణ ఓపెన్ స్కూల్) సర్టిఫికెట్ గుర్తింపు / ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) సర్టిఫికెట్ గుర్తింపు.

**APPENDICES**

Appendix A : Application form for Admission to SSC (Open School)

Appendix B : Application form for Admission to Intermediate (Open School)

Appendix C : List of Government Orders / COBSE Letters / Circulars etc.,

Appendix D : List of CWSN (PH) Categories & Codes.

# అభ్యాసకుల బాధ్యతల అవలోకనం

1. ప్రాస్పెక్టస్‌లో ఇచ్చిన నియమ నిబంధనలను జాగ్రత్తగా చదివి, నమూనా అడ్మిషన్ అప్లికేషన్ ఫారంను జాగ్రత్తగా పూరించండి. ఆ తర్వాత మీ వివరాలన్ని మరియు అర్హతలను సరిచూసుకొని ఆన్‌లైన్‌లో సమర్పించండి.

2. ప్రాస్పెక్టస్‌లో ప్రింట్ అయిన అడ్మిషన్ అప్లికేషన్ నమూనా కాపీని జాగ్రత్తగా పూరించి ఆ తరువాత దానిని పరిశీలించి పూర్తి సంతృప్తి చెందినచో ఆన్‌లైన్ అడ్మిషన్ అప్లికేషన్ ఫారంలో వివరాలు నమోదు చేసుకోవాలి.

3. అభ్యాసకుని యొక్క ఆధార్ నంబర్ మరియ మొబైల్ నంబర్ ఆధారంగా అడ్మిషన్ ఫీజు వసూలు చేయబడును. అదే ఆధార్‌నెంబరు మరియు మొబైల్ నెంబరు పైన వేరొక అడ్మిషన్ ఫీజు చెల్లించిన అంగీకరించబడదు. అభ్యాసకుల యొక్క పాస్ సర్టిఫికెట్ పైన అభ్యాసకుల యొక్క ఆధార్ నెంబర్ ముద్రించబడును.

4. అభ్యాసకుల యొక్క ఫీజు చెల్లింపు గానీ, అడ్మిషన్ నిర్ధారణ గానీ అడ్మిషన్ అప్లికేషన్ సమర్పణగానీ ఆన్‌లైన్‌లో మాత్రమే చేయవలెను. వేరే ఏ విధంగా కూడా అంగీకరించబడదు.

5. అప్లికేషన్‌లో ఇవ్వబడ్డ అంశాలలోని ఏ అంశాన్ని ఖాళీగా ఉంచకండి.

6. అవసరమైన సర్టిఫికెట్‌లను జత చేసి అప్లికేషన్ ఫారంను సమర్పించండి.

7. అభ్యాసకులు అడ్మిషన్ ఫారంలో ఒకసారి పుట్టిన తేది నమోదు చేసుకున్న తర్వాత ఎట్టి పరిస్థితుల్లో మార్చుకొనుటకు వీలులేదు.

8. ఉత్తీర్ణత చేయిస్తామని చెప్పేవారి మాటల ప్రభావానికి గురికాకండి.

9. ప్రాస్పెక్టస్‌లో పేర్కొన్న ప్రవేశ మరియు పరీక్షల రుసుముల కన్నా ఎక్కువ ఎవరికీ చెల్లించకండి.

10. అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్‌లలో ఏర్పాటు చేసిన విషయాల వారి (30) ముఖాముఖి తరగతుల (Personal Contact Programme) కు తప్పనిసరిగా హాజరుకండి.

11. ఎంచుకున్న సబ్జెక్టులలో మొత్తం మూడు ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్ల (Tutor Marked Assignments) ను సమర్పించాల్సి ఉంటుంది. అలా సమర్పించని సందర్భంలో పరీక్షలకు అనుమతించబడరు. మరియు ఫలితాలు నిలిపివేయబడును.

12. పరీక్షల్లో కాపీ కొట్టడంగాని, ఒకరికి బదులు ఇంకొకరు పరీక్షలు రాయడం వంటి అక్రమ పద్ధతులకు పాల్పడకండి.

13. 2026–27 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందిన అభ్యాసకులు ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) పబ్లిక్ పరీక్షకు మొదటిసారిగా ఏప్రిల్ / మే 2027లో హాజరు కావలసి ఉంటుంది.

14. మార్చి / ఏప్రిల్ 2026లో ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులై 2026–27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) లో ప్రవేశం పొందినవారు ఏప్రిల్ / మే 2027లో జరిగే ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) పబ్లిక్ పరీక్షకు మొదటిసారి 1 నుండి 4 సబ్జెక్టుల వరకు మాత్రమే వ్రాయడానికి అర్హులు.

15. ఎప్పుడైనా తెలంగాణ ఓపెన్ స్కూల్ సమాచార నిమిత్తం ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు మీ పేరు, చిరునామా, ఎన్‌రోల్‌మెంట్ నెంబరులను రాయడం మరచిపోరాదు.

16. ఒకసారి హాల్ టికెట్ ముద్రించిన తరువాత మీడియం గానీ, సబ్జెక్టుగానీ, గ్రూపుగాని మార్చుకొనుటకు అవకాశం లేదు.

17. పుట్టిన తేది. హాల్ టికెట్‌లో కాని, **E.N.R./C.N.R**.లో కాని మార్చుటకు ఎవరికీ అధికారం లేదు.

18. అభ్యాసకులు తమ అడ్మిషన్ అప్లికేషన్ ఫారంను ఆన్‌లైన్‌లో సమర్పించే ముందు ఈక్రింద సూచించిన వాటిని జాగ్రత్తగా గమనించాలి.

ఎ) అభ్యాసకులు తమ పేరు, ఇంటి పేరుకు మధ్యలో స్పేసింగ్ మరియు స్పెల్లింగ్ ప్రాస్పెక్టస్ 2.2లో పేర్కొన్న డాక్యుమెంట్ ప్రకారం ఉండవలెను.

బి) అభ్యాసకులు వారి తండ్రి పేరు గాని, తల్లి పేరు గాని మరియు వారి ఇంటిపేరు గాని మధ్యన స్పేసింగ్, స్పెల్లింగ్ ప్రాస్పెక్టస్ లోని సెక్షన్ 2.2 లోని డాక్యుమెంట్ ప్రకారం ఉండవలెను.

సి) అభ్యాసకులు తమ పుట్టిన తేది ప్రాస్పెక్టస్ లోని సెక్షన్ 2.2లోని డాక్యుమెంట్ ప్రకారం ఉండవలెను.

డి) బోధనా మాధ్యమం ఎంపిక

ఇ) సబ్జెక్టు /గ్రూప్ ఎంపిక

ఎఫ్) ఫోటో మరియు సంతకం సెక్షన్ 2 లో సూచించిన పరిమాణంలో ఉండాలి.

జి) మొబైల్ నెం, ఇంటి చిరునామా, ఆధార్ నెం. తప్పకుండా నమోదు చేయవలెను.

**గమనిక: -** e-ప్రాస్పెక్టస్ 2026-27 పూర్తిగా ఇంగ్లీషు నుండి తెలుగులోకి అనువాదము చేయబడినది. ఇందులో ఏ విషయం లోనైనా సందేహం ఉన్నట్లయితే ఇంగ్లీషు ప్రాస్పెక్టస్ 2026-27 చదివి నివృత్తి చేసుకోగలరు.

# 1. తెలంగాణ సార్వత్రిక విద్యా పీఠం విభిన్నమైన పాఠశాల విద్యా వ్యవస్థ

చదువుకోవాలనే కోరిక గల వారి ఉజ్వల భవిష్యత్తుకు తెలంగాణ ఓపెన్ స్కూల్ విద్యావకాశాన్ని కల్పిస్తుంది. నియత పాఠశాలలో 10వ తరగతి వరకు వివిధ కారణాల వలన చదువు కొనసాగించలేని వారికోసం ముఖ్యంగా బాలికలు, మహిళలు, గ్రామీణ యువత, పనిచేయు స్త్రీ, పురుషులు, ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనారిటీలు మరియు ఇతరులకు విద్యనందించడమే తెలంగాణ ఓపెన్ స్కూల్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం. అందరికి విద్యను అందించే లక్ష్యంతో తెలంగాణ ఓపెన్ స్కూల్ ప్రారంభించింది. తెలంగాన రాష్ట్రంలోని 33 జిల్లాలలో, జిల్లా విద్యాశాఖాధికారి ఆధీనంలో స్టడీసెంటర్లుగా పిలువబడే 900 ఎస్.ఎస్.సి (టాస్) మరియు 932 ఇంటర్మీడియట్ (టాస్) అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్లలో మరియు 932 ఇంటర్మీడియట్ (టాస్) అక్రిడిటెట్ ఇనిస్టిట్యూషన్లలో మరియు గుర్తించబడిన వృత్తి విద్యాసంస్థలలో అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది.

## 1.1 తెలంగాణ ఓపెన్ స్కూల్ లక్షణాలు - వెసులుబాట్లు.

**వయోపరిమితి**

i) ఎస్.ఎస్.సి.లో ప్రవేశానికి 31 ఆగష్టు నాటికి 14 సంవత్సరాలు నిండి ఉండాలి. గరిష్ట వయోపరిమితి లేదు.

ii) ఇంటర్మీడియట్‌లో ప్రవేశానికి 31 ఆగష్టు నాటికి 15 సంవత్సరాలు నిండి ఉండాలి. గరిష్ట వయోపరిమితి లేదు.

**III. బోధనామాధ్యమం ఎంపిక**

(ఎ) ఎస్.ఎస్.సి. (తెలంగాణా ఓపెన్ స్కూల్) మరియు ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్)కు గాను తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు మరియు హిందీ మాధ్యమాలలో ఏదేని ఒక మాధ్యమాన్ని ఎంపిక చేసుకోవచ్చు.

(బి) ఇంటర్మీడియట్ (తెలంగాణా ఓపెన్ స్కూల్) కోర్సు తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు మరియు హిందీ మాధ్యమాలలో నిర్వహించబడుతుంది.

iv) **విషయాల ఎంపిక –** అభ్యాసకులు గ్రూపు లిస్టులో ఇచ్చిని ఏ సబ్జెక్టు కాంబినేషన్‌ను అయినా స్కీం ఆఫ్ స్టడీస్‌లో ఇచ్చిన విధంగా ఎంపిక చేసుకోవచ్చు.

## 1.2 ఇంటర్మీడియట్ (తెలంగాణా ఓపెన్ స్కూల్) కోర్సులో గ్రూపు - ఎ లో ఇంగ్లీషు తప్పనిసరి.

1.3 ఎస్.ఎస్.సి (ఓపెన్ స్కూల్) సర్టిఫికెట్‌తో ఉన్నత విద్య అభ్యసించాలనుకునే వారు ముందుగా వారు చేరబోయే బోర్డుల నియమ నిబంధనలను దృష్టిలో ఉంచుకోవాలి. తదనుగుణంగా ఎస్.ఎస్.సి.లో సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలి.

ఉదా. మన రాష్ట్రం ఇంటర్మీడియట్ బోర్డు జూనియర్ కాలేజీలలో చేరాలనుకునేవారు ఈ క్రింది 5 సబ్జెక్టులను తప్పక ఎంపిక చేసుకోవాలి. అవి ఒక భారతీయ భాష, ఇంగ్లీషు, గణితము, శాస్త్ర సాంకేతిక విజ్ఞానము మరియు సాంఘిక శాస్త్రాలను ఎంపిక చేసుకోవాలి. ఇంటర్మీడియట్ (తెలంగాణా ఓపెన్ స్కూల్) లో సైన్స్ గ్రూప్‌లో నమోదు చేసుకొనేవారికి కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది.

ఆసక్తి గల అభ్యాసకులు అదనపు సబ్జెక్టును ఆరవ సబ్జెక్టుగా ప్రవేశ సమయంలో ఎంపిక చేసుకోవచ్చు.

**1.4 విద్య మరియు వృత్తి సంబంధిత విషయాల మిశ్రమం -** పదవ తరగతి (ఎస్.ఎస్.సి)/ ఇంటర్మీడియట్ కోర్సులను అర్థవంతమైనవిగా రూపొందించుటకు విద్యా విషయాలతో పాటు ఒక వృత్తి విద్యా కోర్సులను సెక్షన్–1.3లోని టేబుల్ 1 (ఎ)/(బి) ప్రకారం ఎంపిక చేసుకొనే అవకాశం కల్పించబడింది.

**1.5 నిరంతర మూల్యాంకనం -** మీరు చదువుచున్న సమయంలో మీ ప్రగతిని ఎప్పటికప్పుడు ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్ (టిఎమ్ఏయస్) ద్వారా తెలుసుకోవచ్చు. ప్రతి సబ్జెక్టుకు మూడు టిఎమ్ఏ లను పూర్తి చేసి సమర్పించవలెను. లేకుంటే పబ్లిక్ పరీక్షకు అనుమతించబడరు లేదా ఫలితం అసంపూర్ణమని ప్రకటించబడును.

**1.6 సరళమైన పరీక్షా విధానం -** తెలంగాణా ఓపెన్ స్కూల్ సంవత్సరంలో రెండు మార్లు పబ్లిక్ పరీక్షలను నిర్వహిస్తుంది. మీ రిజిస్ట్రేషన్ అయిన ఐదు సంవత్సరాల కాలంలో తొమ్మిది పర్యాయాలు పబ్లిక్ పరీక్షలకు మీరు హాజరుకావచ్చు. అయితే మొదటిసారి మీరు అడ్మిషన్ పొందిన మొదటి సంవత్సరం తరువాత అంటే ఏప్రిల్/మే లో జరిగే మొదటి పబ్లిక్ పరీక్షకు అర్హులు. మిగతా నాలుగు సంవత్సరాల కాలంలో ప్రతి ఆరు నెలలకొకసారి నిర్వహించు పబ్లిక్ పరీక్షలకు హాజరు కావచ్చు. మీ రిజిస్ట్రేషన్ అయిన ఐదు సంవత్సరాల లోపు మళ్ళీ అడ్మిషన్ తీసుకున్నట్లు అయితే అట్టి అడ్మిషన్ తిరస్కరించబడును.

సాధారణంగా సంవత్సరంలో రెండు సార్లు నిర్వహించు పబ్లిక్ పరీక్షలు ఏప్రిల్/మే మరియు అక్టోబర్/నవంబర్‌లలో ఉంటాయి.

ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్)లో ప్రవేశం పొందిన అభ్యర్థులకు ఎస్.ఎస్.సి.లో ఉత్తీర్ణత పొందిన రెండు సంవత్సరాల కాలపరిమితి దాటిన తర్వాత మాత్రమే ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) పాస్ సర్టిఫికెట్ పొందుటకు అర్హత కలదు.

**1.7 క్రెడిట్ అక్యుమిలేషన్**

మీరు ఒకసారి ఒకటి అంతకన్నా ఎక్కువ సబ్జెక్టులలో పరీక్షలకు హాజరుకావచ్చు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణత పొందిన సబ్జెక్టు మార్కులను నిర్ణీత 5 సంవత్సరాలలో కోర్సు పూర్తి అయ్యేంత వరకు అనగా మొత్తం సబ్జెక్టులలో ఎప్పుడు ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైతే అప్పుడు ఎస్.ఎస్.సి./ ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ ఇవ్వబడును.

**1.8 మార్కుల బదలాయింపు**

(ఎ) ఇతర బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నుండి ఎస్.ఎస్.సి.లో పాసైన ఏవేని 2 సబ్జెక్టుల మార్కులను ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) సర్టిఫికెట్‌కై బదలాయించుకునే అవకాశం కలదు.

(బి) గుర్తించబడిన ఇతర బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ / సెకండరీ బోర్డ్ ఆఫ్ సీనియర్ ఎడ్యుకేషన్ నుండి పాసైన 2 సబ్జెక్టుల వరకు మార్కులను ఇంటర్మీడియట్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌కై బదలాయించుకునే అవకాశం కలదు. అయితే ఈ సబ్జెక్టులు ప్రస్తుతం తెలంగాణ ఓపెన్ స్కూల్ స్కీములోనివై ఉండాలి. టి.ఓ.సి.కి సంబంధించిన నియమాలు సెక్షన్ 2.4లో ఇవ్వబడ్డాయి.

**1.9 ప్రవేశకాల పరిమితి -** తెలంగాణ ఓపెన్ స్కూల్‌లోని ఏ కోర్సులోనైనప్పటికీ కోర్సులో రిజిస్ట్రేషన్ పొందిన నాటి నుండి 5 సం. వరకు ప్రవేశం చెల్లుబాటు అవుతుంది. మీరు తొమ్మిది లేక అంతకన్నా తక్కువ పబ్లిక్ పరీక్షలలో కూడా కోర్సును విజయవంతంగా పూర్తి చేసుకోవచ్చు.

1.10 తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ప్రవేశించి ఐదు(5) సంవత్సరాల కాలంలో కోర్సు పూర్తిచేసుకోని వారు మరోసారిఅడ్మిషన్ పొందుటకు అవకాశం కలదు ఉత్తీర్ణత పొందిన నాలుగు(4) సబ్జెక్టుల వరకు గత పది(10) సంవత్సరాల కాలంలో ఉత్తీర్ణులైన వాటిని బదలాయించుకొనే అవకాశం కలదు. ఇట్టి రీ అడ్మిషన్ పొందుటకు ప్రస్తుతం ఐదు(5) సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారు మాత్రమే అర్హులు.

ఇతర రాష్ట్రప్రభుత్వాలచే గుర్తించబడిన బోర్డులో లేదా ఇతర రాష్ట్రాల ఓపెన్ స్కూల్ ద్వారాఎస్.ఎస్.సి/ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి అనుత్తీర్ణులైన విద్యార్థులు గత ఐదు (5) సంవత్సరాల కాలంలో ఆయా పరీక్షలలో పాసైన ఏవేని రెండు సబ్జెక్టులను ఎస్.ఎస్.సి/ ఇంటర్మీడియట్‌లో ఓపెన్ స్కూల్‌కోర్సుకు బదిలీ చేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. వివరాలు సెక్షన్ 2లో ఇవ్వబడ్డాయి.

**1.2 ఏదేని ఇతర బోర్డుల ద్వారా ఉత్తీర్ణత సర్టిఫికెట్ కలిగియున్న వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ అదే కోర్సులో నమోదుకు అర్హత లేదు.**

తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా ఎస్.ఎస్.సి.లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్)లో నమోదుకు అర్హత లేదు. ఉత్తీర్ణులైన అభ్యర్థులెవరైనా విషయాన్ని దాచి ఉంచి, నమోదు అయ్యి ఉత్తీర్ణత పొందినట్లైతే, అట్టి అభ్యర్థుల ఉత్తీర్ణత సర్టిఫికెట్ రద్దు చేయబడుతుంది.

ఇంటర్మీడియట్ తెలంగాణ ద్వారా గాని, ఇతర బోర్డుల ద్వారా గాని, ఇతర రాష్ట్రాల సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఇంటర్మీడియట్ తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో నమోదుకు అర్హత లేదు. ఉత్తీర్ణులైన అభ్యర్థులెవరైనా విషయాన్ని దాచి ఉంచి తెలంగాణ ఓపెన్ స్కూల్ కోర్సులో నమోదు అయ్యి ఉత్తీర్ణత పొందినట్లైతే, అట్టి అభ్యర్థుల ఉత్తీర్ణత సర్టిఫికెట్ రద్దు చేయబడుతుంది.

**1.3 అధ్యయన ప్రణాళిక**

**టేబుల్ 1 (ఎ) ఎస్.ఎస్.సి. (ఓపెన్ స్కూల్)**

**అకడమిక్ మరియు వృత్తి విద్యా కోర్సుల అధ్యయన ప్రణాళిక**

| గ్రూపు ఎ | గ్రూపు బి | గ్రూపు సి |
|---|---|---|
| 201 హిందీ<br>202ఇంగ్లీషు (తప్పనిసరి)<br>204 మరాఠి<br>205 తెలుగు<br>206 ఉర్దూ<br>208 కన్నడ<br>237 తమిళం | **కాంబినేషన్ - 1**<br>211 గణితం / 223 భారతీయ సంస్కృతి మరియు వారసత్వం<br>215 బిజినెస్ స్టడీస్<br>**కాంబినేషన్ - 2**<br>212 శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానము<br>216 గృహ విజ్ఞానము<br>**కాంబినేషన్ - 3**<br>213 సాంఘిక శాస్త్రము / 222 మనో విజ్ఞాన శాస్త్రము / 214 ఆర్థిక శాస్త్రము | 822 టైలరింగ్ & డ్రస్‌ల తయారీ<br>841 సెల్‌ఫోన్ మెకానిజం<br>842 ఎలక్ట్రీషియన్ & హౌస్ వైరింగ్<br>844 వెల్డింగ్<br>845 తాపీపని<br>846 కార్పెంటరీ<br>851 కంప్యూటర్ కోర్సు<br>863 ఆటోమొబైల్ మెకానిజమ్<br>870 బ్యూటీషియన్ & హెల్త్ కేర్<br>853 ప్రీ స్కూల్ టీచర్ ట్రైనింగ్ |

గమనిక – అడ్మిషన్ ఒక్కసారి నిర్ధారణ అయిన తర్వాత గ్రూపు / సబ్జెక్టు / మీడియం మార్చుకొనుటకు అవకాశము లేదు.

(ఎ) ఎస్.ఎస్.సి. తెలంగాణ ఓపెన్ స్కూల్ – ఎస్.ఎస్.సి. కోర్సుకు సంబంధించిన అధ్యయన ప్రణాళిక టేబుల్ 1(ఎ) లో చూపబడింది. ఎస్.ఎస్.సి. కోర్సు సర్టిఫికెట్ పొందాలంటే కనీసం 5 సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావాలి. అవి గ్రూపు – ఎ లో 2 భాషలు, గ్రూపు – బి లో కనీసం 2 భాషేతర విషయాలు మరియు గ్రూపు – సి నుండి ఒక వృత్తి విద్యా కోర్సు కలిపి మొత్తం 5 సబ్జెక్టులు. అయితే గ్రూపు – సి లోని వృత్తి విద్యా సబ్జెక్టు ఎంపిక ఐచ్ఛికం (ఆప్షనల్). ఒక వేళ వృత్తి విద్యా సబ్జెక్టు ఎంచుకోనట్లయితే 5వ విషయంగా గ్రూపు – ఎ (రెండుకు మించకూడదు) లేదా గ్రూపు – బి లో నుండి ఒక సబ్జెక్టును ఎంచుకోవాలి (మొత్తం 5 సబ్జెక్టులు). సెక్షన్ 1.1లో తెలిపిన విధంగా మీరు అదనంగా మరొక సబ్జెక్టు (ఆరవ సబ్జెక్టుగా) ఎంచుకోవచ్చు.

గమనిక – ఒక్కసారి అడ్మిషన్ కన్ఫాం అయిన తర్వాత గ్రూపు మరియు మీడియం మార్పులకు అనుమతించబడదు.

**1.4 ఇంటర్మీడియట్ అధ్యయన ప్రణాళిక**

i) ఇంటర్మీడియట్ కోర్సు – ఇంటర్మీడియట్ కోర్సుకు సంబంధించి అధ్యయన ప్రణాళిక టేబుల్ 1(బి)లో చూపబడింది. ఇంటర్మీడియట్ కోర్సు సర్టిఫికెట్ పొందాలంటే కనీసం 5 సబ్జెక్టులలో ఉత్తీర్ణులు కావాలి. అవి గ్రూపు ఎలో 1 లేదా 2 భాషలు. ఇంగ్లీషు తప్పనిసరి.

ii) గ్రూపు బి లో కనీసం 2 భాషేతర విషయాలు (సబ్జెక్ట్సు) మరియు గ్రూపు సి నుండి ఒక వృత్తి విద్యాకోర్సు కలిపి మొత్తం 5 సబ్జెక్టులు. అయితే గ్రూపు సి లోని వృత్తి విద్యా సబ్జెక్టు ఎంపిక ఐచ్ఛికం (ఆప్షనల్). ఒకవేళ వృత్తి విద్యా సబ్జెక్టును 5వ విషయంగా ఎంచుకోనట్లయితే గ్రూపు ఎ లో నుండి 2 సబ్జెక్టులు, గ్రూపు బి లో నుండి 3 సబ్జెక్టులు ఎంచుకోవాలి. మొత్తం 5 సబ్జెక్టులు.

తెలంగాణ ఓపెన్ స్కూల్ సర్టిఫికెట్‌ను ఉన్నత చదువులకు ఉపయోగించుకోదలచిన వారు భవిష్యత్తులో వారు చేయాలనుకున్న కోర్సులను, విశ్వవిద్యాలయాల యొక్క ప్రవేశ అర్హతలను దృష్టిలో ఉంచుకొని ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) సబ్జెక్టులను ఎంచుకోవాల్సి ఉంటుంది.

**1.5 ఉన్నత విద్యను అభ్యసించాలని కోరుకునే అభ్యాసకులకు సూచనలు**

i) ఇంజనీరింగ్ కోర్సులో చేరడానికి అర్హతలు – ఇంటర్మీడియట్ కోర్సులో గణితం, భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం మరియు ఇంగ్లీషు సబ్జెక్టులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి.

ii) మెడికల్, అగ్రికల్చర్ మరియు వెటర్నరీ కోర్సుల్లో చేరడానికి అర్హతలు – ఇంటర్మీడియట్ కోర్సులో జీవశాస్త్రం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులతో ఉత్తీర్ణత పొంది ఉండాలి.

iii) బి.ఏ./బి.కాం/బి.ఎస్సీ (హోమ్ సైన్స్) / బిబిఎమ్ కోర్సులో చేరడానికి – గుర్తింపు పొందిన ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ / సీనియర్ సెకండరీ / (తెలంగాణ ఓపెన్ స్కూల్) ఇంటర్మీడియట్ లేదా సమానమైన కోర్సులో పాసై ఉన్నవారు, ప్రస్తుత నిబంధనలు (Norms) అనుసరించి ఈ డిగ్రీకోర్సుల్లో చేరడానికి అర్హత కలిగి ఉంటారు.

iv) ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్)లో మొత్తం 45% మార్కులతో పాసైన వారు డి.ఎడ్‌కు అర్హులు. (ఎస్.సి./ఎస్.టిలకు 40%) (నోట్ – NCTE నియమనిబంధనలను పరిశీలించండి)

v) **5**

i) **బి.ఎస్సీ కోర్సు – బి.ఎస్సీ కోర్సులో మీరు కోరుకునే సబ్జెక్టు సమ్మేళనం కి సంబంధించిన రెండు సబ్జెక్టులలో మీరు మీ సంబంధిత అర్హత కలిగిన కోర్సులో (ఇంటర్మీడియట్) ఉత్తీర్ణులై ఉండాలి. రెండు సబ్జెక్టులు సాధారణ సంబంధిత సబ్జెక్టులుండాలి. ఒకవేళ బి.ఎస్సీ గణితంలో డిగ్రీ చేయాలనుకున్నవారు అర్హత కల్గిన కోర్సులోని సబ్జెక్టు గ్రూపులో గణితం చదివి ఉండాలి.**

**ii) Other combinations in B.Sc. Course :**

| | Group subjects in B.Sc. Course | Group Subjects in (Qualifying Examination) Intermediate |
|---|---|---|
| a) | Maths, Physics and Chemistry | Maths, Physical Sciences |
| b) | Maths, Physics and Electronics | Maths, Physical Sciences |
| c) | Maths, Physics & Comp Sci. | Maths, Physics and Comp. Sci.or Maths, Physical Sciences |
| d) | Maths, Stat, & Comp. Sci. | Maths, Physics and Comp. Sci. or Maths, Physical Sciences or Maths, Economics and Commerce |
| e) | Maths, Physics and Geology | Maths, Physical Sciences |
| f) | Physics, Chem. & Geology | Biological Sciences and Physical Sciences or Maths, Physical Sciences |
| g) | Chemistry, Botany & Zoology | Biological Sciences and Physical Sciences |
| h) | Chem. Zoology & Fisheries | Biological Sciences and Physical Sciences |
| i) | Chem. Botany and Geology | Biological Sciences and Physical Sciences |
| j) | Chem. Zoology and Geology | Biological Sciences and Physical Sciences |
| k) | Chem. Botany & Agriculture | Biological Sciences and Physical Sciences |
| l) | B.Sc. Home Science | First preference Inter Home Sci. or Biological Science and Physical sciences |
| m) | Micro-Biology, Bio-chem, and Aquaculture | +2 Course with Biology and Physical Sciences or any equivalent qualification |
| n) | Botany, Genetics & Chemistry | +2 Course with Biology and Physical Science or any equivalent qualification |
| o) | Micro-Biology, Bio-Chem., and Applied Nutrition & Public Health | a) Intermediate course with Bi.P.C<br>b) +2 course with Bi.P.C<br>c) P.U.C with Bi.P.C |

## టేబుల్ 1 (బి) ఇంటర్మీడియట్

## అకడమిక్ మరియు వృత్తి విద్యా కోర్సుల అధ్యయన ప్రణాళిక

| గ్రూపు ఎ | గ్రూపు బి | గ్రూపు సి |
|---|---|---|
| 301 హింది<br>302 ఇంగ్లీష్ తప్పనిసరి<br>305 తెలుగు<br>306 ఉర్దూ<br>310 అరబిక్ | 311 గణితం<br>312 భౌతి?క శాస్త్రము*<br>313 రసాయన శాస్త్రము*<br>314 జీవశాస్త్రము*<br>315 చరిత్ర<br>316 భౌగోళిక శాస్త్రము<br>317 రాజనీతి శాస్త్రము / పౌర శాస్త్రము<br>318 అర్థశాస్త్రము<br>319 వాణిజ్య / వ్యాపార శాస్త్రము<br>320 వ్యాపార గణక శాస్త్రము<br>321 గృహవిజ్ఞాన శాస్త్రము*<br>328 మనోవిజ్ఞాన శాస్త్రము<br>331 సామాజిక శాస్త్రము<br>335 మాస్ కమ్యూనికేషన్ | 426 అప్పరల్ ఫ్యాషన్ డిజైనింగ్*<br>430 కంప్యూటర్ సైన్స్*<br>460 హోటల్ ఫ్రంట్ ఆఫీస్ ఆపరేషన్స్*<br>462 సాయిల్ అండ్ ఫెర్టిలైజర్ మేనేజ్‌మెంట్*<br>332. చిత్రకళలు (పెయిటింగ్)*<br>404. ఎర్లీ చైల్డ్‌వుడ్ కేర్ & ఎడ్యుకేషన్ |

గమనిక (*) గుర్తుల సబ్జెక్టులకు థియరీ మరియు ప్రాక్టికల్స్ ఉంటాయి. మిగిలిన సబ్జెక్టులకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. ప్రాక్టికల్ రికార్డులను తప్పనిసరిగా సమర్పించాలి.

సి.ఎన్.ఆర్ / ఇ.ఎన్.ఆర్ లో కానీ మరియు హాల్‌టికెట్‌పై ముద్రించిన పుట్టిన తేది మార్చడానికి ఎవరికి అధికారం లేదు.

**Some of the Commonly chosen subject combination offered by TOSS Intermediate Courses.**

| S.No. | Group | Language-1 | Language-2 (Select Only One Language) | Optional-1 | Optional-2 | Optional-3 | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | MPC | English (302) (Compulsory Language For All Courses) | Telugu(305)/Urdu(306)/ Hindi(301)/Arabic(310) | Mathematics (311) | Physics (312) ( * ) | Chemistry (313) ( * ) | |
| 2 | BI.PC | | Telugu(305)/Urdu(306)/ Hindi(301)/Arabic(310) | Biology (314) ( * ) | Physics (312) ( * ) | Chemistry (313) ( * ) | |
| 3 | CEC | | Telugu(305)/Urdu(306)/ Hindi(301)/Arabic(310) | Commerce/ Business Studies(319) | Economics (318) | Political Science(317) (Civics) | |
| 4 | HEC | | Telugu(305)/Urdu(306)/ Hindi(301)/Arabic(310) | History (315) | Economics (318) | Political Science(317) (Civics) | |
| 5 | MEC | | Telugu(305)/Urdu(306)/ Hindi(301)/Arabic(310) | Mathematics (311) | Economics (318) | Commerce/ Business Studies (319) Accountancy (320) (Select Only One Subject ) | |
| 6 | OTHER SUBJECTS GROUP | | Telugu(305)/Urdu(306)/ Hindi(301)/Arabic(310) | Home Science (321) ( * ) /Mass Commu-nication (335) (Select Only One Subject ) | Psychology (328) | Sociology (331) / Geography (316) (Select Only One Subject ) | |
| 7 | M.BI.PC | | Telugu(305)/Urdu(306)/ Hindi(301)/Arabic(310) | Mathematics (311) | Biology (314) ( * ) | Physics (312) ( * ) | Che-mistry (313) ( * ) |

గమనిక

అడ్మిషన్ ఒక్కసారి నిర్ధారణ అయిన తర్వాత సబ్జెక్టులు మార్చుకొనుటకు అవకాశము లేదు.

(*) గుర్తుల సబ్జెక్టులకు థియరీ మరియు ప్రాక్టికల్స్ ఉంటాయి.

లాంగ్వేజెస్, సబ్జెక్టులకు సంబంధించి ఇ–టెక్ట్స్ బుక్స్ మన ఓపెన్ స్కూల్ www.telanganaopenschool.org వెబ్ సైట్ నందు పొందుపరచబడినది.

గమనిక (1)

M.Bi.P.C. కోర్సులో ఆరవ అదనపు సబ్జెక్టు.

అభ్యాసకులు అడ్మిషన్ సమయంలో అదనంగా ఆరవ సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చు. అభ్యాసకులు 3 ఆప్షనల్ సబ్జెక్టులను ఎంపిక చేసుకోవాలి. బయాలజీ, ఫిజిక్స్ మరియు కెమిస్ట్రీ మరియు రెండు లాంగ్వేజెస్ సబ్జెక్టులు ఎంపిక చేసుకోవాలి సాధారణంగా మ్యాథమెటిక్స్ ఆరవ అదనపు సబ్జెక్టు అవుతుంది. అభ్యాసకులు ఎం.పి.సి. గ్రూపును ఎంపిక చేసుకొని ఆరవ సబ్జెక్టుగా బయోలజీని ఎంపిక చేసుకుంటే అప్పుడు బయాలజీ అదనపు ఆరవ సబ్జెక్టు అవుతుంది. ఒకసారి సబ్జెక్టులు ఎంపిక చేసుకున్నాక వారు ఉతీర్ణులైన, అను ఉత్తీర్ణులైన మార్చుకొనుటకు అవకాశం లేదు ఈ అదనపు ఆరవ సబ్జెక్టు యొక్క మార్కులు ఫలితము ఎంపిక చేసుకున్న ఐదు సబ్జెక్టుల ఫలితాలపై ప్రభావము ఉండదు. ఈ ఐదు(5) సబ్జెక్టుల మొత్తము మార్కులతో అదనపు ఆరవ సబ్జెక్టు యొక్క మార్కులు కలుపబడవు. అదనపు ఆరవ సబ్జెక్టు యొక్క మెమోరండం మార్క్ షీటును వేరుగా ఇవ్వబడును. అదేవిధంగా ఎంపిక చేసుకున్న ఐదు సబ్జెక్టుల యొక్క మార్కుల ప్రభావము అదనపు ఆరవ సబ్జెక్టుపై ఉండదు.

గమనిక (2)

ఒకసారి అడ్మిషన్ నిర్ధారణ అయిన తర్వాత గ్రూపు/ సబ్జెక్టు / మీడియం మార్చుకొనుటకు అవకాశం లేదు.

# 2. ప్రవేశం 2026-2027

### 2.1 ప్రవేశ పద్ధతులు

i) అభ్యాసకులు సరైన ఆధార్ నంబర్ అప్లికేషన్ ఫారంలో వ్రాయాలి. ఒక్క ఆధార్ నంబర్‌కు ఒక్క అప్లికేషన్ మాత్రమే అనుమతించబడును.

ii) అభ్యాసకులు తాము పదవ తరగతి చదవగల్గిన పరిజ్ఞానము / పదవ తరగతి అనుత్తీర్ణులైన వారు పదవ తరగతిలో అడ్మిషన్ పొందుటకు అర్హత కల్గి ఉంటారు. అభ్యాసకులు ఎస్.ఎస్.సి. ఉత్తీర్ణులైన వారు మరియు ఇంటర్మీడియట్ /XII అనుత్తీర్ణులైన వారు ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ పొందుటకు అర్హత కలిగి ఉంటారు.

iii) ఎఐ సెంటర్‌లో ఎస్.ఎస్.సి. మరియు ఇంటర్మీడియట్‌లో గరిష్ఠంగా 200 మంది అభ్యాసకులకు ప్రవేశం కల్పించబడుతుంది. మొదట వచ్చిన వారిని మొదటిగా నమోదు చేసుకోబడును.

iv) సైన్స్ గ్రూపులో అడ్మిషన్ పొందాలనుకునే ఆభ్యాకులు సైన్స్ జూనియర్ కాలేజీలోనే నమోదు చేసుకోవాలి. గరిష్టంగా 80 మంది అభ్యాసకులకు అవకాశం కలదు.

v) ఎఐ సెంటర్ల ద్వారా అభ్యాసకులు అడ్మిషన్ తీసుకోవాలి.

అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్ (ఎఐ) గుర్తింపు పొందిన (కాలేజీలు, పాఠశాలలు) ద్వారా అభ్యాసకుల ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు అందరికీ అందుబాటులో ఉంటాయి. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రవేశాలు సాధారణంగా జూన్ 2026లో ప్రారంభం అవుతాయి. అందువల్ల విద్యార్థులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అధికార website.www.telanganaopenschool.org ని క్రమం తప్పకుండా సందర్శిస్తూ తాజా సమాచారం కొరకు వేచి ఉండాలి. మరింత సమాచారం, లేదా సహాయం కొరకు సంబంధిత జిల్లా శాఖ అధికారులను, మండల విద్యాశాఖ అధికారులను, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్‌ను, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులను సందర్శించవచ్చును.

vi) నిర్ణయించిన అడ్మిషన్ ఫీజు వివరాలు సెక్షన్ 2.5లో చూడవచ్చు. ఎఐ సీట్ల సంఖ్యకు అనుగుణంగా అడ్మిషన్ తీసుకోబడును.

vii) తెలంగాణ ఓపెన్ స్కూల్ రూపొందించిన ప్రాస్పెక్టస్‌ను ఎలాంటి రుసుము చెల్లించకుండా ఎంపిక చేసుకొన్న ఎఐలలో పొందవచ్చును.

viii) అప్లికేషన్ ఫారం నింపటానికి ముందు ప్రాస్పెక్టస్‌లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదివి అప్లికేషన్ ఫారం పూర్తి చేయాల్సి ఉంటుంది. ప్రాస్పెక్టస్‌లో ప్రింటు అయిన అడ్మిషన్ అప్లికేషన్ నమూన కాపీని జాగ్రత్తగా పూరించండి. ఆ తర్వాత తప్పులను సరిచూసుకొని ఆన్‌లైన్‌లో అప్లికేషన్ ఫారం సబ్‌మిట్ చేసుకోవాలి.

ix) అభ్యాసకుని పేరు, తండ్రి పేరు మరియు తల్లి పేరు అడ్మిషన్ సమయంలో అభ్యాసకులు వారి యొక్క పూర్తి పేరును, తండ్రి పేరును మరియు తల్లి పేరును వారి ఇంటి పేరుతో సహా నింపాలి. అప్లికేషన్‌లో నమోదు చేసేటప్పుడు వారి ఎస్. ఎస్. సి. మెమో,టిసి, రికార్డు షీట్, పుట్టిన తేదీ సర్టిఫికెట్ (డి.ఓ.బి)లో నమోదైన విధంగా సెక్షన్ 2.2 లో పేర్కొన్న డాక్యుమెంట్స్ ప్రకారం ఉండాలి.

నమోదులో స్పేసింగ్ /స్పెల్లింగ్/ సంక్షిప్తాక్షరాలు మరియు పూర్తి పేరు వారి రికార్డు ప్రకారం ఉండాలి.

x) అభ్యాసకురాలు వివాహిత అయినట్లయితే తండ్రి/తల్లి యొక్క ఇంటిపేరు నమోదుచేయాలి. అడ్మిషన్ ఫారమ్‌లో వారు తమ భర్తపేరు లేదా భర్త ఇంటిపేరు నమోదు చేయకూడదు. పై సర్టిఫికెట్లలో తల్లిపేరు నమోదు కానట్లయితే అభ్యాసకులు ఆధార్, రేషన్‌కార్డు ఆధారంగా తగిన శ్రద్ధతో తప్పులు లేకుండా తల్లిపేరును నమోదు చేయాలి.

xi) గార్డియన్ పేరు – అభ్యాసకుడు ఒక సంరక్షకుని సంరక్షణలో ఉండి, సంరక్షకుని పేరును నమోదు చేయాలనుకుంటే అతను / ఆమె మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ జారీ చేసిన సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయాలి / సమర్పించాలి.

xii) అభ్యాసకులు అప్‌లోడ్ చేసిన ఫోటో మరియు సంతకం స్పష్టంగా లేకపోయినా మరియు కనిపించకపోయినా తెలుపు మరియు నలుపు రంగులో ఉన్నచో అట్టి వాటిని తిరస్కరించబడును. ఒకసారి అడ్మిషన్ నిర్ధారణ అయిన తర్వాత మార్చుకోవడానికి అవకాశం లేదు.

xiii) లింగం దరఖాస్తులో పురుషుడు / స్త్రీ/మహిళ / ట్రాన్స్‌జెండర్ కాలమ్‌ను నమోదు చేయాలి. ట్రాన్స్ జెండర్ విషయానికొస్తే, దరఖాస్తుతో పాటు జిల్లా మెడికల్ బోర్డు జారీ చేసిన సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేయాలి / సమర్పించాలి.

xiv) గుర్తింపు చిహ్నాలు – దరఖాస్తులో స్పష్టంగా కనిపించే విధంగా ఉన్న పుట్టుమచ్చలను నమోదు చేయాలి.

xv) అప్లికేషన్ యొక్క నమూనా కాపీని పూరించండి. దానిని సంబంధిత ఎఐ కో ఆర్డినేటర్ ద్వారా ధృవీకరించి తగిన రుసుము చెల్లించి టిఎస్ ఆన్‌లైన్ / మీ సేవ వెబ్‌సైట్ ద్వారా సమర్పించండి.

xvi) ఆన్‌లైన్ అప్లికేషన్ ఫారం యొక్క ప్రింటౌవుట్ కాపీని సంబంధిత పత్రాలతో పాటు 2 (రెండు) పని దినాలలో అడ్మిషన్ నిర్ధారణ కొరకు ఎఐ కో ఆర్డినేటర్‌కి సమర్పించాలి. ఇతర కాపీనీ భవిష్యత్తులో కరస్పాండెన్స్ కోసం మీ వద్ద ఉంచుకోవాలి.

xvii) ఎఐ కో ఆర్డినేటర్ ఆన్‌లైన్ అప్లికేషన్‌ను ఆన్‌లైన్ లాగిన్‌లలో ఆన్‌లైన్ డేటాను ఒరిజినల్ సర్టిఫికెట్ రిఫరెన్స్‌తో పరిశీలిస్తారు. ఎఐ కో ఆర్డినేటర్ ఏవైనా దిద్దుబాట్లు ఉంటే ఆన్‌లైన్ అప్లికేషన్‌లో చేసి అతని / ఆమె స్థాయిలో దరఖాస్తును నిర్ధారించాలి. ఒకసారి ధృవీకరించబడిన అప్లికేషన్, తదుపరి సవరణ సాధ్యం కాదు. అప్లికేషన్ యొక్క నిర్ధారణ తర్వాత ఎఐ కో ఆర్డినేటర్ ఎన్‌క్లోజర్‌ల యొక్క అన్ని కాపీలతోపాటు అప్లికేషన్ యొక్క ప్రింట్‌అవుట్‌ను సురక్షిత కస్టడీలో ఉంచాలి. ఒరిజినల్ సర్టిఫికెట్లను అభ్యాసకుడికి తిరిగి ఇవ్వవచ్చు. ఎఐ కో ఆర్డినేటర్ అడ్మిషన్ రిజిస్టర్‌లో మరియు ఇతర రిజిస్టర్స్ అనగా పిసిపి అటెండెన్స్ రిజిస్టర్, టిఎమ్ఏ రిజిస్టర్, ఎగ్జామినేషన్ రిజిస్టర్స్ మొదలగు నందు అభ్యాసకుని యొక్క పూర్తి వివరాలను నమోదు చేయాలి.

xviii) అభ్యాసకుల సంతకం చేసిన ఆన్‌లైన్ ప్రింట్ అవుట్ కాపీ మాత్రమే ఆమోదించబడుతుంది. మరియు ఇతర చేతితో వ్రాసిన దరఖాస్తులు ఆమోదించబడవు.

xix) ఎఐ వద్ద దరఖాస్తు యొక్క నిర్ధారణ మాత్రమే అడ్మిషన్ పొందినట్లు కాదని అభ్యాసకులు గమనించాలి. అభ్యాసకుడు సమర్పించిన అన్ని వివరాలతో కూడిన ధృవపత్రాలను జిల్లా/రాష్ట్ర అధికారులు సక్రమంగా పరిశీలించి తుది నిర్ధారణ చేయాలి.

xx) సమర్పించిన ధృవపత్రాలతో అభ్యాసకుడి వివరాలను సరిచేయడానికి మరియు ముందస్తు నోటీసు లేకుండా అడ్మిషను నిర్ధారించడానికి లేదా రద్దు చేయడానికి జిల్లా / రాష్ట్ర అధికారులకు హక్కు ఉంటుంది. సమర్పించిన సర్టిఫికెట్లలో ఏవైనా అవకతవకలు / తప్పులు/ సరిపడినంత తప్పుడు వివరాలు కనుగొనబడితే, దరఖాస్తు తిరస్కరించబడుతుంది.

xxi) నిర్దిష్ట స్ట్రీమ్ (గ్రూపు/మీడియం) క్రింద అడ్మిషన్ నిర్ధారించబడిన తర్వాత, అభ్యాసకుడు తదుపరి కాలానికి స్ట్రీమ్ (గ్రూపు/మీడియం)ను మార్చుకొనుటకు వీలులేదు. ప్రత్యేక సందర్భంలో ఒకవేళ అభ్యాసకులు గ్రూపు/ మీడియాను మార్చుకోవాలి అనుకుంటే సెక్షన్ 2.8లో సూచించిన విధంగా మార్చుకోవచ్చు.

xxii) అడ్మిషన్ రికార్డులలో సవరణ – అభ్యాసకుడు మొదటి పబ్లిక్ పరీక్షకు హాజరు కావడానికి ముందు (లేదా అడ్మిషన్ రిజిస్ట్రేషన్ తేది నుండి హాల్‌టికెట్ ఇచ్చే లోపు) సంబంధిత ధృవపత్రాలను డి.ఇ.ఓ. ద్వారా డైరెక్టర్ టాస్‌కి అవసరమైన రుసుము (డైరెక్టర్ పేరు మీద డి.డి) జతచేసి సమర్పించిన తర్వాత పరిగణించబడుతుంది. అడ్మిషన్ రిజిస్ట్రేషన్ తేది నుండి హాల్‌టికెట్ ఇచ్చేలోపు సవరణ చేసుకోవడం వల్ల పాస్ సర్టిఫికెట్స్ తప్పులు లేకుండా జారీచేయబడతాయి. 3 సంవత్సరాల తర్వాత ఏ విధమైన సవరణలు చేసుకోవడానికి వీలులేదు.

xxiii) ఒకవేళ అభ్యాసకుని యొక్క అడ్మిషన్ ఏ కారణం చేతనైనా తిరస్కరించబడితే ఎట్టి పరిస్థితుల్లో ఫీజు తిరిగి ఇవ్వడం కానీ, వేరొకరికి సర్దుబాటు చేయడం కానీ జరుగదు. అడ్మిషన్ అప్లికేషన్ ఫారంను సంబంధిత ధృవపత్రాలను నమోదు చేసుకునే పూర్తి బాధ్యత అభ్యాసకునిదే.

xxiv ) అభ్యాసకులు స్వయం అభ్యాసన సామాగ్రి కోసం వేచి చూడకుండా అభ్యాసకులు ఇ–స్వయం అభ్యాసన సామాగ్రిని www.telanganaopenschool.org వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

xxv ) ఆన్‌లైన్‌లో వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ చేసుకొని ఆన్‌లైన్ అప్లికేషన్ సమర్పించినంత మాత్రాన అడ్మిషన్ పొందినట్లు, పరీక్షలు వ్రాయడానికి అర్హత సాధించినట్లు కాదు.

నిర్ణయించిన అడ్మిషన్ ఫీజు వివరాలు సెక్షన్ 2.5లో చూడవచ్చు.

**2.2 (ఎ) ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) ప్రవేశానికి అవసరమైన అంశాలు**

**- సమర్పించవలసిన పత్రాలు టేబుల్ 2 (ఎ) ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్)**

| అంశాలు | ఎస్.ఎస్.సి. |
|---|---|
| (1) కనీస వయస్సు<br>ధృవీకరణ పత్రాలు | ప్రవేశం పొందే సంవత్సరానికి ఆగష్టు 31 నాటికి అభ్యాసకుని వయస్సు 14 సంవత్సరాలు నిండి ఉండాలి.<br>1. మున్సిపల్ అధికారి / తహశీల్‌దారు/ జిల్లా జనన మరణ రిజిస్ట్రార్ జారీ చేసిన అటెస్టెడ్ కాపీ.<br>గమనిక :- అభ్యాసకులు తెలుసుకోవలసినది ఏమనగా ఒకసారి ఆన్‌లైన్ అడ్మిషన్ ఫారంలో పుట్టిన తేదీ నమోదు చేసిన తర్వాత జీవో ఆర్ టి 723 ఎస్.ఇ. బడ్జెట్ (ఎస్.ఎస్.ఏ)డిపార్ట్‌మెంట్ తేది. 27-9-2008 ప్రకారం ఎట్టి పరిస్థితులలో పుట్టిన తేదీని మార్చుకొనుటకు అవకాశం లేదు. కావున అభ్యాసకులు ఆన్‌లైన్‌లో తప్పులు లేకుండా తమ వివరాలను నమోదు చేయాలి.<br>2. అభ్యాసకుని పుట్టిన తేది.ని తెలిపే ఏదేని పాఠశాల రికార్డు షీట్ / టి.సి. సమర్పించాలి. (2 జిరాక్స్ కాపీలతో), వీటిలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారైతే ప్రధానోపాధ్యాయుడు ధృవీకరించిన పత్రము, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలో చదివిన విద్యార్థి అయితే ఆ పాఠశాల ఇచ్చిన సర్టిఫికెట్‌ను డిప్యూటీ ఇ.ఓ/డి.ఇ.ఓ గారు ధృవీకరించాలి. |
| (2) కనీస విద్యార్హతలు<br>(3) నివాస ధృవీకరణ<br>తెలంగాణ రాష్ట్రంలో | ఏమి లేవు<br>1. అయితే అభ్యాసకుడు తాను పదవ తరగతి చదవగలిగే పరిజ్ఞానం కలిగి ఉన్నాననే సొంత ధృవీకరణ పత్రంపై సంతకం చేసి ఇవ్వాలి.<br>2. గతంలో ఏదేని పాఠశాలలో చదివిన తరగతులకు సంబంధించిన పత్రముల రికార్డ్ షీట్ / టి.సి. కాపీలను జతచేయవలెను.<br>3. నివాసం తాలూకా సాక్ష్యం కొరకు సంబంధిత తహశీల్‌దారు లేదా స్థానిక మున్సిపల్ అధికారి ధృవీకరించిన నివాస పత్రమును జత పరచవలెను. |

గమనిక – i) ఒకసారి అప్లికేషన్ ఫారంలో పుట్టిన తేదీని ప్రకటించాక దానిని మార్చడం జరుగదు.

ii) ఎఐ కో ఆర్డినేటర్‌కు మైగ్రేషన్ సర్టిఫికేట్ ఇచ్చే అధికారం లేదు.

**2.2 (బి) ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) ప్రవేశానికి అవసరమైన అంశాలు – సమర్పించవలసిన పత్రాలు**

**టేబుల్ 2 (బి) ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్)**

| అంశాలు | ఇంటర్మీడియట్ |
|---|---|
| (1) కనీస వయస్సు | విద్యార్థులు ప్రవేశం పొందే సంవత్సరానికి ఆగష్టు 31 నాటికి అభ్యాసకుని వయస్సు 15 సంవత్సరాలు నిండి ఉండాలి. |
| ధృవీకరణ పత్రాలు | పుట్టిన తేదీ గల ధృవీకరించబడిన మెట్రిక్యులేషన్/సెకండరీ సర్టిఫికెట్ యొక్క అటెస్టెడ్ కాపీ (2 జిరాక్స్ కాపీలు). |
| (2) కనీస విద్యార్హతలు | గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా సెకండరీ ఎగ్జామినేషన్ ఎస్.ఎస్.సి. – ఉత్తీర్ణతా సర్టిఫికెట్. |
| (3) నివాస ధృవీకరణ తెలంగాణ రాష్ట్రం | ఇతర రాష్ట్రాలలో ఎస్.ఎస్.సి. పాసైన వారు నివాస ధృవీకరణ పత్రం జతపరచాలి. |

**గమనిక -** గుర్తించబడిన బోర్డుల జాబితా – 2.3 సెక్షన్‌లోని గుర్తించబడిన బోర్డులో చదివి ఎస్.ఎస్.సి.లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మాత్రమే ఇంటర్మీడియట్ కోర్సు తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో నమోదు అవకాశం కలదు. ఈ క్రింది జాబితాను గమనించండి.

## 2.3 LIST OF RECOGNIZED BOARDS / COUNCILS / OPEN SCHOOLS

| Sl. No. | Council of Boards and Recognized Boards |
|---|---|
| 1 | Board of Intermediate Education, VidyaBhavan, Nampally, Hyderabad |
| 2 | Board of Secondary Education, Chappel Road, Nampally, Hyderabad |
| 3 | Telangana Open School Society, Government of Telangana, Opp. L. B. Stadium 'E' Gate, S.C.E.R.T Campus, III Floor, Basheerbagh, Hyderabad |
| 4 | Assam Higher Secondary Education Council, Bamunimaidam, Guwahati |
| 5 | Board of Secondary Education, ASSAM |
| 6 | Bihar School Examination Board, Budh Marg, Patna |
| 7 | Bihar Board of Open Schooling & Examination, Chanakya National Law University Campus, Nyay Nagar, Mithapur, Patna |
| 8 | Bihar State Madrasa Education Board, 5, Vidyapati Marg, Patna |
| 9 | Bihar Sanskrit Shiksha Board, 414 F, Govindayan, East Boaring Canal Road, Patna |
| 10 | BanashtaliVidyapith, P.O. Banasthali, Vidyapith |
| 11 | Central Board of Secondary Education, 2, Community Centre, Shiksha Kendra, PreetVihar, Delhi |
| 12 | Chattisgarh Board of Secondary Education, Pension Bada, Raipur |
| 13 | Chattisgarh State Open School, Pension Bada, Raipur |
| 14 | Chattisgarh Sanskrit Board, Pension Bada, Raipur |
| 15 | Chattisgarh Madrasa Board, A-55, Street No. 4, KataraTalab, (C.G), Raipur |
| 16 | Council of the Indian School Certificate Examinations, Plot No.35 & 36, M.B. Road, Sector VI, PushpVihar,Saket, New Delhi |
| 17 | Dayalbagh Educational Institute (Deemed University), Dayalbagh, Agra |
| 18 | Goa Board of Secondary and Higher Secondary Education, Alto Betim, Berdez, Goa |
| 19 | Gujarat Secondary & Higher Secondary Education Board, Sector 10-B, Near Old Sachivalaya, Gandhinagar |
| 20 | Board of School Education, Haryana, Hansi Road, Bhiwani |
| 21 | H.P. Board of School Education, GyanaLokParisar, Civil Lines, Dharmasala, Kangra |
| 22 | J & K State Board of School Education, Rehari Colony, Jammu (Nov to April), New Campus Bemina, Bye Pass, Srinagar (May to Oct) |
| 23 | Jharkand Academic Council, Ranchi, Gyandeep Campus, Bargawan, Namkum, Ranchi |
| 24 | Government of Karnataka, Deptt. Of Pre-University Education, 18th Cross, Sampige Road, Malleswaram, Bangalore |
| 25 | Karnataka Secondary Education Examination Board, 6th Cross, Malleswaram, Bangalore |
| 26 | Kerala Board of Public Examination PareekshaBhawan, Poojapura, Thiruvananthapuram |
| 27 | Kerala Board of Higher Secondary Examination, Housing Board Buildings, Santhi Nagar, Thiruvananthapuram |
| 28 | Maharashtra State Board of Secondary and Higher Secondary Education, S.R. No. - 832-A, Final Plot No-178,179, Near Balchitrawani, Behind Agharkar Research Institute, Bhamburda, Shivajinagar, Pune |
| 29 | Board of Secondary Education, Shivaji Nagar, Bhopal, Madhya Pradesh |
| 30 | M.P. State Open School, School Education Department, Govt. of M.P., Shivajinagar, Bhopal |
| 31 | Maharishi Patanjali Sanskrit Sansthan, Tulsinagar, Bhopal, Madhya Pradesh |
| 32 | Board of Secondary Education, Babupara, Imphal, Manipur |
| 33 | Council of Higher Secondary Education, Babupara, Imphal, Manipur |
| 34 | Meghalaya Board of School Education, West Garo Hills, Tura, Meghalaya |
| 35 | Mizoram Board of School Education, Chaltlang, P.O. Ramhlan, Aizwal |
| 36 | Nagaland Board of School Education, Post Box. 613, Kohima |
| 37 | National Institute of Open Schooling, A-24-25, Insituttional Area, Sector-62, NOIDA |
| 38 | Council of Higher Secondary Education, Orissa, C-2 Prajnapitha, Samantapur, Bhubaneswar |
| 39 | Board of Secondary Education, Bajrakabati Road, Cuttack |
| 40 | Punjab School Education Board, VidyaBhawan, SAS Nagar Phase-8, Mohali |
| 41 | Board of Secondary Education, Jaipur Road, Ajmer, Rajasthan |
| 42 | Rajasthan State Open School, 2-2 A, JhalanaDoongri, Jaipur |
| 43 | State Board of School Examinations & Board of Higher Secondary Examinations, Directorate of Govt. Examinations, College Road, Chennai |
| 44 | Tripura Board of Secondary Education, P.N. Complex, GurkhaBasti, P.O. Kunjaban, Agartala, Tripura West |
| 45 | U.P. Board of High School & Intermediate Education, Allahabad |
| 46 | U.P. Sec. Sanskrit Education Council, Sanskrit Bhawan, 2 Shahmeena Road, Lucknow |
| 47 | Board of School Education, Uttarakhand, Ram Nagar, Nainital |
| 48 | West Bengal Board of Secondary Education, NiveditaBhawan, Block DJ-8, Sect.III, Vidhan Nagar, Kolkatta |
| 49 | W.B. Council of Higher Seconary Education, VidyasagarBhavan, 9/2, D.J. Block, Sector-II, Salt Lake, Kolkata |
| 50 | West Bengal Board of Primary Education, Acharya Prafulla Chandra Bhavan, DK 7/1, Sector-2, Salt Lake City, Kolkata |
| 51 | Wes Bengal Board of Madrasah Education, Begum RokaiyaBhavan, 19 Haji Md. Mohan Square, Kolkata |
| 52 | West Bengal Council of Rabindra Open Schooling, BikashBhavan (2nd Floor) East Block, Salt Lake, Kolkata |
| 53 | A.P. Open School Society, Government of Andhra Pradesh, Amaravathi, Andhra Pradesh. |

## 2.4 మార్కుల బదలాయింపు

### (ఎ) ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సుకు మార్కుల బదలాయింపు

కౌన్సిల్ ఆఫ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌చే గుర్తింపు పొందిన భారతదేశంలోని సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డులలో అనుత్తీర్ణులైన పదవ తరగతి విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్టులో పాసైనను, తెలంగాణ ఓపెన్ స్కూల్ సెకండరీ కోర్సులో ప్రవేశం పొంది, మార్కుల బదలాయించుకునే సౌకర్యం కలదు.

మీరు ఈ సౌకర్యాన్ని గరిష్టంగా ఏదేని రెండు సబ్జెక్టులవరకు వినియోగించుకోవచ్చు.  ఐతే ఈ సబ్జెక్టులలో కనీసం 35% మార్కులతో గత ఐదు సంవత్సరాలలో పాసై ఉండాలి. అనగా 2022 మార్చి / జూన్ తరువాత పాసై ఉండాలి. ఈ సబ్జెక్టులు ఎస్.ఎస్.సి (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సు అధ్యయన ప్రణాళికలోనివై ఉండాలి.

మీరు టిఓసి సదుపాయాన్ని వినియోగించుకోదల్చిన సబ్జెక్టుల పూర్తి వివరాలు, మార్కులను అడ్మిషన్ ఫారంలో తెలిపి, దానితో పాటు సంబంధిత బోర్డువారు జారీ చేసిన ఒరిజినల్ మార్కుషీటును జతపర్చాలి. ఈ సదుపాయం పొందగోరే వారు ఇట్లు బదలాయించుకునే సబ్జెక్టులకై ఒక సబ్జెక్టుకు 200/– రూపాయలు చొప్పున ప్రవేశ సమయంలోనే ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. లేనిచో టి.ఓ.సి. సదుపాయం వర్తించదు.

పదవ తరగతిలో ద్వితీయ భాషగా చదివిన సబ్జెక్టుకు టిఓసికి అవకాశం లేదు. ఉదా. హిందీ (పాస్ మార్కులు 35 మార్కులు కాదు కనుక)

**గమనిక –** టిఓసి సదుపాయం పొందగోరే అభ్యాసకుని ప్రస్తుతం చదువుతున్న మీడియం, తాను చదివిన మీడియం ఒకటై ఉండాలి.

## 2.4 (బి) ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సు మార్కుల బదలాయింపు

గుర్తింపు పొందిన స్కూల్/సెకండరీ ఎడ్యుకేషన్ ద్వారా అనుత్తీర్ణులయిన సీనియర్ సెకండరీ విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్టులో పాసైనను, ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సులలో ప్రవేశం పొంది, మార్కులు బదలాయించుకునే సౌకర్యం కలదు. మీరు ఈ సౌకర్యాన్ని గరిష్టంగా ఏవేని రెండు సబ్జెక్టుల వరకు వినియోగించుకోవచ్చు. ఈ సబ్జెక్టులో ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరములలో పాసై ఉంటేనే ఆ సబ్జెక్టును టి.ఓ.సి.గా వినియోగించుకునే అవకాశం కలదు. ఐతే ఈ సబ్జెక్టులలో కనీసం 35% మార్కులతో గత ఐదు సంవత్సరాలలో పాసై ఉండాలి. అనగా 2022 మార్చి/మే లో లేదా ఆ తర్వాత పాసై ఉండాలి. ఈ సబ్జెక్టులు ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సు అధ్యయన ప్రణాళికలోనివై ఉండాలి. ఒకటి లేదా రెండు సబ్జెక్టులను టిఓసికై బదలాయించగా మిగతా మూడు లేదా నాలుగు సబ్జెక్టులను ఇంటర్మీడియట్ (ఓపెన్ స్కూల్) కోర్సులో ఎంచుకోవలసి ఉంటుంది. మీకిష్టమైతే అదనపు సబ్జెక్టును (6వ సబ్జెక్టుగా) కూడా ఎంచుకోవచ్చు.

మీరు టిఓసి సదుపాయాన్ని వినియోగించుకోదల్చిన సబ్జెక్టుల పూర్తి వివరాలు, మార్కులను అడ్మిషన్ ఫారంలో తెలిపి, దానితో పాటు సంబంధిత బోర్డు వారు జారీచేసిన ఒరిజినల్ మార్కు షీటును జతపర్చాలి.

**2.4(సి)** **పున: ప్రవేశము మరియు టి.ఓ.సి.:** తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠంలో 10వ తరగతి మరియు ఇంటర్మీడియట్‌లో ప్రవేశించిఐదు(5) సంవత్సరాల కాలంలో కోర్సు పూర్తిచేసుకోని వారు మరోసారిఅడ్మిషన్ పొందుటకు అవకాశం కలదు ఉత్తీర్ణత పొందిన నాలుగు(4) సబ్జెక్టుల వరకు గత పది(10) సంవత్సరాల కాలంలో ఉత్తీర్ణులైనప్పటికీ వాటిని బదలాయించుకొనే అవకాశం కలదు. ఇట్టి రీ అడ్మిషన్ పొందుటకు ప్రస్తుతం ఐదు(5) సంవత్సరాలు పూర్తి చేసుకున్నవారు మాత్రమే అర్హులు.

ఇతర రాష్ట్రప్రభుత్వాలచే గుర్తించబడిన బోర్డులో లేదా ఇతర రాష్ట్రాల ఓపెన్ స్కూల్ ద్వారాఎస్.ఎస్.సి/ఇంటర్మీడియట్ పరీక్షలు రాసి అనుఉత్తీర్ణులైన విద్యార్థులు గత ఐదు (5) సంవత్సరాల కాలంలోఆయా పరీక్షలలో పాసైన ఏవేని రెండు సబ్జెక్టులను ఎస్.ఎస్.సి/ఇంటర్మీడియట్‌లో ఓపెన్ స్కూల్‌కోర్సుకు బదిలీ చేసుకొనే అవకాశం కల్పించబడుతుంది. వివరాలు సెక్షన్ 2లో ఇవ్వబడ్డాయి. అభ్యాసకులే ఎస్.ఎస్.సి.(టి.ఓ.సి.)కు ప్రతి సబ్జెక్టుకు రూపాయలు 200, ఇంటర్మీడియట్ ప్రతి సబ్జెక్టుకు రూపాయలు 300 అడ్మిషన్ ఫీజుతో పాటు చెల్లించాలి.

ఈ సదుపాయం పొందగోరే వారు ఇట్లు బదలాయించుకునే సబ్జెక్టులకై ఒక సబ్జెక్టు 300/- రూపాయల చొప్పున ప్రవేశ సమయంలోనే చెల్లించాల్సి ఉంటుంది.

గమనిక – టిఓసి సదుపాయం పొందగోరే అభ్యాసకునికి ప్రస్తుతం చదువుతున్న మీడియం, తాను చదివిన మీడియం ఒకటై ఉండాలి.

టిఓసి సదుపాయం పొందగోరే అభ్యాసకులు ప్రవేశ సమయంలోనే వారు మార్కుల బదలాయింపు కోరు సబ్జెక్టులు మరియు వారి పొందిన మార్కులను తెలియజేయుచు సంబంధిత బోర్డువారు జారీచేసిన ఒరిజినల్ మార్కుల మెమోని సంబంధిత ఏ.ఐ. కో ఆర్డినేటర్‌కి సమర్పించవలెను. తదుపరి ఏ.ఐ. కో ఆర్డినేటర్ జిల్లా విద్యాశాఖాధికారి/జిల్లా కో ఆర్డినేటర్‌కు నిర్ణీత సమయంలో సమర్పించవలెను. వెంటనే జిల్లా విద్యాశాఖాధికారి/జిల్లా కో ఆర్డినేటర్ నిర్ణీత సమయంలో టాస్ డైరెక్టర్‌గారికి సమర్పించవలెను. లేనిచో టి.ఓ.సి. సదుపాయము వర్తించదు.

## 2.5 అడ్మిషన్ ఫీజు వివరాలు

### (ఎ) ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ఫీజు వివరాలు

**టేబుల్ 3(ఎ) అడ్మిషన్ ఫీజు వివరాలు (ఆలస్య రుసుము లేకుండా)**

| కోర్సు<br>ఎస్ఎస్‌సి (ఓపెన్ స్కూల్) | జనరల్ కేటగిరి<br>పురుషులు | రిజర్వుడ్ కేటగిరి ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ వర్గాల, అశక్తత గలవారు, మాజి సైనికోద్యోగుల పిల్లలు ట్రాన్స్‌జెండర్ మరియు అన్నివర్గాల స్త్రీలు |
|---|---|---|
| (ఎ) రిజిస్ట్రేషన్ ఫీజు (అందరికి) | రూ. 150/- | రూ. 150/- |
| (బి) అడ్మిషన్ ఫీజు | | |
| 1. 5 సబ్జెక్టులకు | రూ. 1400/- | రూ. 1000/- |
| 2. ప్రతి అదనపు సబ్జెక్టుకు | రూ. 200/- | రూ. 200/- |

**(బి) ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ఫీజు వివరాలు**

ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సుకు సంబంధించిన అడ్మిషన్ ఫీజు వివరాలు దిగువనున్న టేబులు 3(బి)లో ఇవ్వబడ్డాయి. టేబుల్‌లో పేర్కొన్న ఫీజుకన్నా అదనంగా చెల్లించకండి.

**టేబుల్ 3(బి)**

| **కోర్సు ఎస్ఎస్‌సి (ఓపెన్ స్కూల్)** | **జనరల్ కేటగిరి పురుషులు** | **రిజర్వుడ్ కేటగిరి ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ వర్గాల, అశక్తత గలవారు, మాజీ సైనికోద్యోగుల పిల్లలు, ట్రాన్స్‌జెండర్ & మరియు అన్నివర్గాల స్త్రీలు** |
|---|---|---|
| ఎ) ఇంటర్మీడియట్ రిజిస్ట్రేషన్ ఫీజు | రూ. 300/- | రూ. 300/- |
| బి) అడ్మిషన్ ఫీజు | | |
| 1. ఐదు సబ్జెక్టులకు | రూ. 1500/- | రూ. 1200/- |
| 2. ప్రతి అదనపు సబ్జెక్టుకు | రూ. 300/- | రూ. 300/- |

చెల్లించవలసిన ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ఫీజు వివరాలు (ఆలస్య రుసుము లేకుండా) అడ్మిషన్ ఫీజు చెల్లించుటకు నిర్ణయించిన చివరి తేదీ అయిన తరువాత అడ్మిషన్ పొందాలనుకునే వారు టేబుల్ 3 (ఎ & బి) ఇచ్చిన అడ్మిషన్ ఫీజుతోపాటు ఎస్.ఎస్.సి. 100/- లు ఇంటర్మీడియట్‌కు రూ. 200/- అదనంగా చెల్లించాలి.

నోట్

i) ఒకసారి చెల్లించిన ఫీజు తిరిగి వాపసు చేయబడదు. లేక మరొక దానికి బదలయించబడదు.

ii) అడ్మిషన్ ఫీజులో రాయితీ (కన్షెషన్) కోరే ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ, మాజీ సైనికోద్యోగుల పిల్లలు, ట్రాన్స్‌జెండర్ అశక్తత గలవారు తమ దరఖాస్తుకు మద్ధతుగా అవసరమైన డాక్యుమెంట్స్ ప్రవేశ సమయంలోనే జత చేయాల్సి ఉంటుంది. వివరాలు టేబుల్ 4లో ఇవ్వబడినది.

iii) మీరు చెల్లించిన అడ్మిషన్ ఫీజులోనే అధ్యయన సామాగ్రి, గుర్తింపు కార్డు అందజేయబడతాయి.

**టేబుల్ 4 - ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) మరియు ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్)**

ఫీజు రాయితీ పొందగోరే రిజర్వుడు కేటగిరి అభ్యర్థులు జతచేయాల్సిన డాక్యుమెంట్లు ఈ క్రింది పట్టికలో ఇవ్వబడినవి.

| కేటగిరి | జతపరచవలసిన డాక్యుమెంట్లు |
|---|---|
| i) ఎస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీలు | సంబంధిత తహశీల్దార్ లేక ఆర్డివోలచే జారీచేయబడిన ఇంటిగ్రేటెట్ సర్టిఫికెట్ (ఈ సర్టిఫికెట్ నందు కమ్యూనిటీ, వయస్సు, స్వస్థలం, నివాస చిరునామా వివరాలు ఉండాలి). |
| ii) దివ్యాంగులు (డిసేబుల్డ్) ట్రాన్స్ జెండర్స్ | సంబంధిత మెడికల్ బోర్డుచే జారీ చేయబడిన సర్టిఫికెట్ |
| iii) మాజీ సైనికోద్యోగుల పిల్లలు | సంబంధిత జిల్లా సైనిక సంక్షేమాధికారిచే జారీ చేయబడిన సర్టిఫికెట్ |

గమనిక – దివ్యాంగుల ప్రవేశ రుసుములో సంబంధిత డి.ఇ.ఓ. గారు ధృవీకరించిన పి.హెచ్ సర్టిఫికేట్స్ జిరాక్స్ కాపీని. ఎ.ఐ కో ఆర్డినేటర్‌కి సమర్పించాలి. లేనిచో పి.హెచ్ సదుపాయం వర్తించదు.

## 2.6 అడ్మిషన్ ఫీజు ఎలా చెల్లించాలి

నిర్దేశించిన అడ్మిషన్ ఫీజును www.telanganaopenschool.org / TGOnline / Mee Seva ద్వారా చెల్లించి అడ్మిషన్ ఫారంతో ఒక కాపీని జతపరచి ఎఐలో సమర్పించాలి. రెండవ కాపీని మీరు అడ్మిషన్ ఫారంకు, అడ్మిషన్ ఫీజుకు, అదనపు సబ్జెక్టు (ఆరవ సబ్జెక్టు) ఫీజుకు, టిఓసి ఫీజుకు మరియు ఇతర ఫీజులకు సాక్ష్యంగా భద్రపరచుకోవాలి.

నిర్ణయించిన ఫీజు కంటే తక్కువ చెల్లించినను, ఎ.ఐకి కేటాయించిన సీట్ల పరిమితి దాటినను అభ్యాసకుల దరఖాస్తులను ఎ.ఐ. స్వీకరించినప్పటికీ ఆ దరఖాస్తు నిరాకరించడం జరుగుతుంది. దానికి టాస్ ఎలాంటి బాధ్యత వహించదు.

### 2.6.(1) ఎస్.ఎస్.సి / ఇంటర్మీడియట్ ప్రవేశ విధానం మరియు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్

1. అభ్యాసకులుప్రాస్పెక్టస్ ను క్షుణ్ణంగా పరిశీలించి వారి అర్హతల పట్ల పూర్తి సంతృప్తి చెందిన తర్వాత నమూనా అడ్మిషన్ అప్లికేషన్ ఫారం ఒరిజినల్ మరియు డూప్లికేట్ ప్రాస్పెక్టస్ లో ఇచ్చిన అపెండిక్స్ ఏ లేదా బి ని పూరించాలి.
2. అభ్యాసకులు అడ్మిషన్ అప్లికేషన్ ఫారం ను పూరించిన తర్వాత ఏఐ కోఆర్డినేటర్ పరిశీలనకు సమర్పించాలి.ఏఐ కోఆర్డినేటర్ అప్లికేషన్ పరిశీలించి తదుపరి మార్పులు చేర్పులు చేయకుండా సంతకము మరియు స్టాంపు వేయాలి.
3. అభ్యాసకులుప్రాస్పెక్టస్ సెక్షన్ 2.5 సూచించిన విధంగా అడ్మిషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలి. ఏ వ్యక్తికి గాని ఈ సంస్థకు గాని ఎలాంటి రుసుము చెల్లించరాదు.
4. అభ్యాసకులు ఏఐ కోఆర్డినేటర్ చే ద్రువీకరించబడిన నమూనా అడ్మిషన్ అప్లికేషన్ డూప్లికేట్ కాపీ లోని వివరాలను టాస్ వెబ్‌సైట్‌లో లేదా తెలంగాణ ఆన్‌లైన్‌లో అడ్మిషన్ ఫీజు మరియు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి సంబంధిత ధ్రువపత్రాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. టి.జి. ఆన్‌లైన్ సేవలను వినియోగించుకున్నందుకు రూపాయలు 25 ను అదనంగా యూజర్ చార్జీలుగా చెల్లించాలి.

5. దివ్యాంగులకు సి.డబ్ల్యూ.ఎస్.ఎన్., పి.హెచ్. లభించు అదనపు సదుపాయాలను అప్లికేషన్ లోని మరియు వార్షిక పరీక్షలలో పొందగోరు దివ్యాంగులు కాంపిటేటివ్ అథారిటీ వారు ఇచ్చిన సర్టిఫికెట్ లోని కేటగిరి కోడ్ ప్రాస్పెక్టస్‌లోని అపెండిక్స్ డి ని పరిశీలించి నమోదు చేయాలి. అభ్యాసకులు ఒరిజినల్ పీ.హెచ్. సర్టిఫికెటు, సదరం సర్టిఫికెట్ మరియు గజిటెడ్ ఆఫీసర్ చే ధృవీకరించబడిన జిరాక్స్ కాపీని ఏఐ కోఆర్డినేటర్‌కి సమర్పించాలి. ఏఐ కోఆర్డినేటర్ ఒరిజినల్ సర్టిఫికెట్ పరిశీలించి అభ్యాసకులకు తిరిగి ఇవ్వవలెను మరియు అటెస్టెడ్ కాపీని డీఈఓ ద్వారా స్టేట్ ఆఫీసుకు పంపించాలి. ఆలస్యంగా సమర్పించిన పి.హెచ్ సర్టిఫికెట్లు తిరస్కరించబడును.

6. అభ్యాసకులు ప్రవేశ సమయంలోనే దివ్యాంగుల సదుపాయాల ప్రకారం గ్రూపు– ఏ కింద భాషా విషయాల మినహాయింపు కోరు వారు సంబంధిత ప్రవేశపరంలో భాషా విషయం మినహాయింపు కోడ్. స్పష్టంగా ఏఐ కోఆర్డినేటర్ దగ్గర అందుబాటులో ఉన్న సూచించిన ఫారంలో పేర్కొనవలెను. ఈ సదుపాయం కేవలం అడ్మిషన్ సమయంలోనే వినియోగించుకోవాలి అడ్మిషన్ తేదీ ముగిసిన తర్వాత ఎట్టి అభ్యర్థనను స్వీకరింపబడవు.

7. మీసేవ లేదా టి.జి.ఆన్‌లైన్ వారి నుండి అడ్మిషన్ అప్లికేషన్ ఫారం ప్రింట్, ఫీజు రిసిప్ట్‌తో కలిసి తీసుకోవాలి. వీటిని భవిష్యత్తు అవసరాల కొరకు తమ దగ్గర భద్రపరచుకోవాలి.

8. అభ్యాసకులు ఆన్‌లైన్ అడ్మిషన్ అప్లికేషన్ ఫారంను (ఒక ఒరిజినల్ రెండు జిరాక్స్‌కాపీలు) సంబంధిత ధృవపత్రాలను అనగా పుట్టిన తేదీ విద్యార్హతలు, కుల ధ్రువీకరణ పత్రము, నివాస ధ్రువీకరణ పత్రము, దివ్యాంగు సర్టిఫికెట్ మొదలగునవి (సెక్షన్ 2.2 పరిశీలన) ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీలను 10 పని దినాలలో ఏఐ కోఆర్డినేటర్‌కు పరిశీలనకు సమర్పించాలి.

9. ఏఐ కోఆర్డినేటర్ ఆన్‌లైన్ అడ్మిషన్ అప్లికేషన్ ఫారంలోని వివరాలను పరిశీలించి ఏమైనా తప్పులు ఉన్నచో వాటిని సవరించి ఒరిజినల్ సర్టిఫికెట్లను అభ్యాసకులకు తిరిగి ఇవ్వవలెను జిరాక్స్ కాపీని తమ దగ్గర భద్రపరచుకోవాలి.

10. అభ్యాసకులు అడ్మిషన్ అప్లికేషన్ ఫారంను ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే సరిపోదు ఏఐకోఆర్డినేటర్ ద్వారా సమర్పించిన అడ్మిషన్ అప్లికేషన్లను జిల్లా పరిశీలనా కమిటీకి వారు నిర్ధారించాలి.

11. ఆన్‌లైన్ రిజిస్టర్ అడ్మిషన్ అప్లికేషన్ సంబంధిత ధ్రువీకరణ పత్రాలలోని అభ్యాసకుల అర్హత పేరులో అక్షర దోషాలు పేరు మరియు ఇంటిపేరు మధ్యన స్పేస్, పుట్టిన తేదీ, ఎంపిక చేసుకున్న విషయాలు, మీడియం మొదలగునవి వాటిని క్షుణ్ణంగా పరిశీలించి రాష్ట్ర కార్యాలయం నిర్ధారించిన సమయంలో జిల్లా పరిశీలన కమిటీకి సమర్పించాలి.

12. జిల్లా విద్యాధికారి గారి అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా అడ్మిషన్ నిర్ధారణ కమిటీ వారు ఏఐ కోఆర్డినేటర్ నుండి వచ్చిన ఆన్‌లైన్ అడ్మిషన్ అప్లికేషన్ యొక్క హార్డ్ కాపీలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా అడ్మిషన్లను నిర్ధారించాలి.

13. అసంతృప్తిగాఉన్న అడ్మిషన్ అప్లికేషను, సంబంధిత ధ్రువపత్రాలు, నిర్ధారించిన ఫోటో, సంతకం సరిగాలేని వాటిని తిరస్కరించాలి.

14. ఒకసారి అడ్మిషన్ ఫీజు కట్టిన తర్వాత ఎట్టి పరిస్థితులలోనూ తిరిగి ఇవ్వబడదు మరియు సర్దుబాటు చేయబడదు.

15. అభ్యాసకులు టాస్ వెబ్‌సైట్ నుండి స్వయం అధ్యయన సామగ్రిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

16. **ఈ క్రింది కారణాలవల్ల ముందస్తు సమాచారం లేకుండా అడ్మిషన్ రద్దు చేయబడును.**

- అడ్మిషన్ ఫారం అసంపూర్ణంగా ఉన్నప్పుడు
- నిర్ణయించిన ఫీజు కంటే తక్కువ చెల్లించినప్పుడు
- అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించనప్పుడు
- తప్పుడు డాక్యుమెంట్లు సమర్పించినప్పుడు
- కనీస వయస్సు లేనప్పుడు
- తప్పుడు సమాచారం ఇచ్చినపుడు
- డబుల్ అడ్మిషన్ తీసుకున్నవారు
- ఇతర బోర్డుల నుండి ఉత్తీర్ణత పొందిన సర్టిఫికెట్లను గుప్తంగా ఉంచి టాస్ ఎస్ఎస్సి/ఇంటర్మీడియట్‌లో కానీ అడ్మిషన్ పొందినట్లయితే
- అభ్యాసకులు అడ్మిషన్ తీసుకున్న ఐదు సంవత్సరాల లోపుఎస్. ఎస్. సి./ఇంటర్మీడియట్‌లో అడ్మిషన్ పొందినట్లయితే
- ఫోటో మరియు సంతకం స్పష్టంగా లేకపోయినా
- నిర్దేశించిన పరిమాణంలో, రంగులో మొదలగునవి లేనప్పుడు
- అడ్మిషన్ అప్లికేషన్‌లో తప్పు ఆధార్ నెంబర్ నమోదు చేసినచో
- తప్పు మొబైల్ నెంబర్ అప్లికేషన్‌లో నమోదు చేసినచో
- చిరునామా తప్పుగా నమోదు చేసినప్పుడు

గమనిక : అడ్మిషన్ ఏ కారణంచేతనైనా రద్దు చేసిన పక్షంలో పున పరిశీలించడం, ఫీజును వాపసు చేయడం జరుగదు. ఒకవేళ అభ్యాసకుడు తప్పుడు డాక్యుమెంట్లను, తప్పుడు సమాచారమును ఇచ్చినట్లయితే చట్టపరంగా చర్యలు చేపట్టబడును.

**2.6.2 ఎస్.ఎస్.సి. / ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) అడ్మిషన్ ధృవీకరణ**

1. జిల్లా నిర్ధారణ కమిటీ అడ్మిషన్ సంబంధిత కోర్సును నిర్ధారించాలి
2. జిల్లా అడ్మిషన్ నిర్ధారణ కమిటీచే నిర్ధారించబడిన ఆన్‌లైన్ అడ్మిషన్ల యొక్క అడ్మిషన్ నెంబర్లు తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం టాస్ ద్వారా ఇవ్వబడతాయి.
3. ఒకవేళ ఎప్పుడైనా అడ్మిషన్‌లో లోపాలు తెలంగాణ ఓపెన్ స్కూల్ దృష్టికి వచ్చినచో రద్దు చేయబడును. ఒకవేళ అభ్యాసకుడు పరీక్షలకు హాజరైనను ఫలితాలను నిలుపుదల చేస్తుంది.
4. అభ్యాసకుడు తమకు ఇచ్చిన గుర్తింపుకార్డు లోని వివరాలను సరిచూసుకొని ఒకవేళ ఏవైనా తేడాలు ఉంటే వెంటనే ఏఐ కోఆర్డినేటర్ దృష్టికి తేవాలి. ఈకోర్సు పూర్తి అయ్యే వరకు గుర్తింపు కార్డును తమ దగ్గర భద్రపరచుకోవాలి.

5. సాధారణంగా అభ్యాసకుడు దరఖాస్తు సమర్పించిన ఏఐసెంటర్లో ఎస్.ఎస్.సి.లో అయితే 20 మంది ఇంటర్మీడియట్ అయితే 25 మంది కంటే తక్కువ అభ్యర్థులు ఉన్నచో వారికి దగ్గరలోని వేరొక ఏఐసెంటర్లో ప్రవేశం కల్పించబడుతుంది. ఒకవేళ ఎస్. ఎస్.సి.లో 20, ఇంటర్లో 25 కంటే మించి గరిష్టంగా 200 మంది అభ్యాసకులు ఉన్నచో వారికి ఎంపిక చేసుకున్న ఏఐసెంటర్లోనే ప్రవేశం కల్పించ బడుతుంది.

గమనిక

ఏఐ సెంటర్‌లో అభ్యాసకుల సంఖ్య 20 కంటే తక్కువ నమోదైతే, ఇచ్చిన సూచన మేరకు డిఇఓ / జిల్లా కో-ఆర్డినేటర్ దగ్గరలోని పిసిపి సెంటర్‌లో మెర్జి చేయవలెను. అట్టి ఏఐ సెంటర్ ప్రత్యేక నమోదు కార్యక్రమంలో అభ్యాసకుల నమోదు పెరిగినా దానిని పరిగణలోకి తీసుకోబడదు. అట్టి ఏఐ సెంటర్‌లు ఎటువంటి నిధులు పొందలేదు.

## 2.7 గ్రూపు/సబ్జెక్టు మార్పు

ఎ. అభ్యాసకులు సబ్జెక్టు/ సబ్జెక్టులు/ మీడియం/గ్రూపు మార్చుకో దలిచినట్లయితే అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరంలో పది(10) పి.సి.పి. తరగతుల గడువులోగా మార్చుకోవలసి ఉంటుంది. ప్రతి సబ్జెక్టు మార్పుకోసం 500/-ఎస్. ఎస్. సి.మరియు 600/-ఇంటర్మీడియట్ కొరకు డిడిని డైరెక్టర్ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ హైదరాబాద్ పేరున చెల్లించాలి. ఇట్టి అభ్యర్థనలను అభ్యాసకుడు 10 పి.సి.పి. తరగతులకు ముగిసిన మూడు పని దినాలలో ఏఐ కోఆర్డినేటర్‌కు సమర్పించాలి. అట్టి అభ్యర్థనలను ఏఐ కోఆర్డినేటర్ బాధ్యత వహించి 10 పి.సి.పి. తరగతులు ముగిసిన తర్వాత ఏడు పని దినాలలో సంబంధిత TOSS డైరెక్టర్ గారికి సమర్పించాలి.

బి. ఒకవేళ అభ్యాసకులు సబ్జెక్టు/ సబ్జెక్టులు/ మీడియం/గ్రూపు అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరంలో మార్చుకోదలచుకుంటే అట్టి అభ్యర్థనను 11 పి.సి.పి. తరగతుల తర్వాత నుండి అపరాధరుసుము లేకుండా వార్షిక పరీక్ష ఫీజు చెల్లింపు వరకు సబ్జెక్టు/ మీడియం మార్పుకోసం అభ్యర్థనలను స్వీకరించబడును. ఇందుకు గాను అభ్యాసకులు2500/-ఎస్.ఎస్.సి.కి 3000/- రూపాయలు ఇంటర్మీడియట్‌కు మరియు నియమ నిబంధనలకులోబడి ఏఐకోఆర్డినేటరు అభ్యాసకుల యొక్క అభ్యర్థనలను డైరెక్టర్ టాస్ గారికి వారు చెల్లించిన రుసుమును మూడు రోజులలో సమర్పించాలి. ఇట్టి సదుపాయము అభ్యాసకులకు అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరం వరకే వర్తించును. అభ్యాసకులు ఇంటర్మీడియట్‌లో సైన్స్‌గ్రూపు నుండి అన్ని అర్హతలు కలిగిఉంటే ఆర్ట్స్ గ్రూపులోకి మారవచ్చు కానీ ఆర్ట్స్‌గ్రూపు నుండి సైన్స్ గ్రూపులోకి మారడానికి అవకాశం లేదు.

సి. అభ్యాసకులు పరీక్ష ఫీజు చెల్లించిన తర్వాత మీడియం /సబ్జెక్టు/గ్రూపు మార్చుకొనుటకు ఎట్టి పరిస్థితులలో అభ్యర్థనలను స్వీకరించబడవు.

డి. అభ్యాసకులు తాము మార్చుకున్న సబ్జెక్టు, మీడియం వార్షిక పరీక్ష రాయడానికి 24పి.సి.పి. తరగతులకు హాజరై ఉండాలి.

ఇ. అభ్యాసకులు ఏఐ కోఆర్డినేటర్‌కు అందుబాటులో ఉండాలి. ఒకవేళ మీరు కోరిన మార్పులకు సంబంధించిన అభ్యర్థనలను తిరస్కరణలకు గురైతే మీరు చెల్లించిన ఫీజు తిరిగి ఇవ్వబడదు.

## 2.8 అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్ సమాచారం (స్టడి సెంటర్)

ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) / ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్)

మీరు ప్రవేశమునకు ఎంచుకున్న అక్రిడిటెడ్ ఇనిస్టిట్యూషన్ ఈ క్రింది సేవలను అందిస్తుంది.

1) మీరు పూర్తిచేసిన దరఖాస్తు ఫారమును స్వీకరిస్తుంది.

2) ఆన్‌లైన్ అడ్మిషన్ అప్లికేషన్ యొక్క హార్డ్‌కాపీని అవసరమైన ధ్రువపత్రాలను సమీక్షిస్తుంది. ఒకవేళ అవసరమైనచో తప్పులను ఆన్‌లైన్‌లో మరియు హార్డ్‌కాపీలో సరిచేసి ఒక జత ధ్రువపత్రాలను జిల్లా కమిటీకి సమర్పిస్తుంది. జిల్లా కమిటీ వాటిని పరిశీలించి నిర్ధారిస్తుంది.

3) అడ్మిషన్ వివరాలను పరిశీలించి వాటిప్రకారము గుర్తింపుకార్డులను జారీచేస్తుంది.

4) అధ్యయన సామగ్రి (పాఠ్యపుస్తకాలు)ని ఉచితంగా అందిస్తుంది.

5) ఏఐ సెంటరు 30 ముఖాముఖి తరగతులను ప్రతి అభ్యాసకునికి నిర్వహిస్తుంది. ప్రతి అభ్యాసకుడు ప్రతి సబ్జెక్టులో 24 పి.సి.పి.తరగతులకు హాజరు కావాలి. ఒకవేళ హాజరు కాకపోతే వార్షిక పరీక్షలో రాయడానికి అనుమతించబడదు.

6) ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులకు అదనంగా 48 తరగతులను నిర్వహిస్తుంది. అభ్యాసకులు ఇవి తప్పనిసరిగా హాజరు కావాలి.

7) ఎంపిక చేసుకున్నకోర్సులో ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే పి.సి.పి.తరగతిలో బోధకుని ద్వారా నివృత్తి చేసుకోవాలి.

8) ట్యూటర్ మార్క్ ఆసైన్‌మెంట్స్ సమర్పించుటకు తేదీలను బోధకుని ద్వారా తెలుసుకోవాలి.

9) సబ్జెక్టు లేదా మీడియం మార్పులకు ఆన్‌లైన్‌లో అప్లికేషన్లను అనుమతి వాటికి సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి గారికి పంపించాలి.

10) వార్షిక పరీక్షల రుసుము, వార్షిక పరీక్షల కాల పట్టిక, ముఖాముఖి తరగతుల విషయము, హాల్ టికెట్ల జారీ, పరీక్షాకేంద్రాలు మరియు అవసరమైన వివరాలను ఏఐ కోఆర్డినేటర్ ద్వారా లేదా అతనిచే నియమించబడిన అధికారులకు అందుబాటులోఉండి తెలుసుకోవాలి.

11. వార్షిక పరీక్షల యొక్క ఫలితాలను నోటీసు బోర్డులో ఉంచబడతాయి. మరియు మార్క్ షీట్, పాస్ సర్టిఫికేట్, మైగ్రేషన్ సర్టిఫికేట్ మొదలగునవి రాష్ట్రకార్యాలయం ద్వారా ఇవ్వబడతాయి.

12. ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినచో డూప్లికేట్ సర్టిఫికెట్ పొందుటకు మార్గదర్శనం చేస్తుంది

13. ఏఐ సెంటర్‌లు అభ్యాసకులకు తగిన సూచనలు సలహాలు పరీక్ష రుసుము తేదీలు మరియు ఇతర అవసరమైన సమాచారాన్ని సమర్థవంతంగా అందిస్తాయి.

# 3. తెలంగాణ ఓపెన్ స్కూల్‌లో విద్యాబోధన ప్రక్రియ

ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్)/ ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్)లో చేరిన మీరు బోధనా విషయాలను సొంతంగా నేర్చుకోవాల్సి ఉంటుంది. అనగా మీరు స్వయం అభ్యసకులన్నమాట. ఇక్కడ బోధనా విషయాలను మీకు నచ్చిన విధంగా వీలైన సమయంలో చదువుకొనే అవకాశం వుంది. విద్యాబోధన ప్రక్రియ స్వయం అధ్యయన సామాగ్రిని చదవడం ద్వారా, దృశ్యశ్రవణ కార్యక్రమాల ద్వారా, పిసిపిలో ముఖాముఖి తరగతులలో పాల్గొనడం ద్వారా మరియు ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్లను పూర్తి చేయడం ద్వారా కొనసాగుతుంది.

### 3.1 స్వయం అధ్యయన సామాగ్రి

ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) / ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్)

ప్రత్యేకంగా రూపొందించిన సబ్జెక్టు అధ్యయన సామాగ్రి ఎఐ ద్వారా మీకు అందజేయబడుతుంది. ప్రవేశం పొందిన ఎఐలోనే మీరు ఎంచుకున్న బోధన మాధ్యమంలో లేదా గ్రూపులో మీ యొక్క అధ్యయన సామాగ్రిని తీసుకోవాల్సి ఉంటుంది.

3.2 సెక్షన్‌లో సూచించిన విధంగా

### 3.2 ముఖాముఖి తరగతులు Offline/Online ద్వారా నిర్వహించబడును.

30 ముఖాముఖి తరగతులు ప్రతి సబ్జెక్ట్‌లో నిర్వహించబడతాయి. అందులో అభ్యాసకులు ప్రతి సబ్జెక్టులో 24 ముఖాముఖితరగతులకు హాజరు కావాలి ఎస్ఎస్‌సి ప్రాక్టికల్ ఉన్న ఒకేషనల్ సబ్జెక్టులకు తరగతులు నిర్వహిస్తారు మరియు అదనంగా ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ ఉన్న సబ్జెక్టులకు 48 ముఖాముఖి తరగతులు ఉంటాయి.

ఏదైనా కారణంగా భౌతిక పిసిపి తరగతులు జరగనట్లు అయితే వర్చువల్ పిసిపిలు ఏర్పాటు చేయబడును.

ఏఐసెంటర్ అడ్మిషన్ రిజిస్టర్‌ను నిర్వహించాలి పి.సి.పి.తరగతుల యొక్క అటెండెన్స్ రిజిస్టర్‌ను మరియు ప్రాక్టికల్ రిజిస్టర్ ను నిర్వహించాలి అటెండెన్స్ వివరాలను తప్పకుండా జిల్లా విద్యాశాఖ అధికారి గారికి సమర్పించాలి. దీని ద్వారా అభ్యాసకుల యొక్క పరీక్షల అర్హత నిర్ధారించబడుతుంది పి.సి.పి.తరగతులు ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 వరకు నిర్ణయించబడిన రోజులలో మరియు ప్రాక్టికల్ తరగతులు ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు నిర్వహించబడతాయి.

పిసిపి తరగతులు పాఠ్యప్రణాళికను పూర్తి చేయుటకు ఉద్దేశించినవి కావు. నియత పాఠశాలలో మాదిరి తరగతి బోధన జరుగుతుందని ఆశించకూడదు. ఇక్కడి అధ్యాపకులు మీ సందేహాల నివృత్తిలో, సమస్యల పరిష్కారంలో తోడ్పడి అవసరమైన సలహాలను అందిస్తారు. మీరు 30 పిసిపి తరగతులన్నింటికి హాజరు కావచ్చు. అయితే ప్రాక్టికల్‌కు సంబంధించి 48 తరగతులు తప్పనిసరి.

### 3.2. (ఎ) ఎస్.ఎస్.సి (తెలంగాణ ఓపెన్ స్కూల్)/ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) అకాడమిక్ షెడ్యూల్ 2026-27.

ముఖాముఖి తరగతులు మీరు ఎంపిక చేసుకున్న అక్రిడెటెడ్ ఇన్‌స్టిట్యూషన్‌లో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారము ఆగష్టు 2026 నుండి ప్రారంభమవుతాయి. ఈ ముఖాముఖి తరగతులు పబ్లిక్ హాలిడేస్‌లో నిర్వహించబడతాయి. దీనికి సంబంధించిన షెడ్యూలు జిల్లా కో ఆర్టినేటర్ ద్వారా గాని లేదా తెలంగాణ ఓపెన్ స్కూల్ వెబ్‌సైట్ ద్వారా గాని తెలుసుకోవచ్చును. అభ్యాసకులు అందరూ 30 ముఖాముఖి తరగతులు మరియు 48 రోజుల ప్రాక్టికల్ తరగతులు తప్పనిసరిగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం హాజరు కావలెను. ముఖాముఖి తరగతి షెడ్యూలు ప్రకారంగా హాజరు అయినచో అభ్యాసకులకు ఉపయోగకరంగా ఉంటుంది.

### 3.3 ట్యూటర్ మార్క్ అసైన్‌మెంట్స్

మీరు చదువుతున్న సమయంలో మీ కోర్సు యొక్క అభ్యాస పురోగతిని తెలుసుకోవడానికి మీరు ప్రతి సబ్జెక్టులో మూడు ట్యూటర్ మార్క్‌డ్ అసైన్‌మెంట్స్‌ను సమర్పించవలసి ఉంటుంది. సంబంధిత కో-ఆర్డినేటర్స్ సిలబస్ ఆధారంగా అసైన్‌మెంట్‌ను ఇస్తారు. వాటిని నిర్ణీత సమయంలో మీరు కో ఆర్డినేటర్‌కి ఇవ్వవలసి ఉంటుంది. ఆ తర్వాత వాటిని మూల్యాంకనం చేసి మీ అభ్యాస పురోగతిపై కో ఆర్డినేటర్ తమ అభిప్రాయాన్ని తెలియజేస్తారు. ఈ టి.యం.ఎ మార్కుల అసైన్‌మెంట్లను ఎఐ కో ఆర్డినేటర్ మిగతా రికార్డులతో పాటు భద్రపరచాలి.

# 4. వృత్తి విద్యాకోర్సులు

ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) / ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సు నందు విద్యావిషయక కోర్సులతో పాటు వృత్తి విద్యాకోర్సులు కూడా అందించబడుతున్నాయి. అభ్యాసకులు తాము ఎంచుకున్న 5 లేక 6 సబ్జెక్టులలో వృత్తివిద్యా కోర్సును ఒక సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు. వృత్తి విద్యా కోర్సులు, కోర్సుల యొక్క కోడ్‌లతో కూడిన పట్టిక క్రింద ఇవ్వబడినది.

### 4.1(ఎ) కోర్సుల వివరాల పట్టిక

**4.1 ఎస్.ఎస్.సి కోర్సు (గ్రూప్-సి)**

| క్రమ సంఖ్య | ఎస్.ఎస్.సి. కోర్సు | సబ్జెక్ట్ కోడ్ |
|---|---|---|
| 1 | టైలరింగ్, డిజైనింగ్ & డ్రస్ తయారీ | 822 |
| 2 | సెల్‌ఫోన్ మెకానిజమ్ | 841 |
| 3 | ఎలక్ట్రీషియన్ & హౌస్ వైరింగ్ | 842 |
| 4 | వెల్డింగ్ | 844 |
| 5 | తాపీ పని | 845 |
| 6 | కార్పెంటరీ | 846 |
| 7 | కంప్యూటర్ కోర్సు | 851 |
| 8 | ప్రీ – స్కూల్ టీచర్ ట్రైనింగ్ | 853 |
| 9 | ఆటోమొబైల్ మెకానిజమ్ | 863 |
| 10 | బ్యూటీషియన్ & హెల్త్ కేర్ | 870 |

సూచన

1) ఓపెన్ స్కూల్‌చే గుర్తించబడిన వృత్తి విద్యాసంస్థలలో అభ్యాసకులు వృత్తి విద్యాకోర్సులకు నిర్ధారిత కాలపరిమితిలో తర్ఫీదు పొందవలసి ఉంటుంది. అలా కాని పక్షంలో థియరీ మరియు ప్రాక్టికల్ పరీక్షలకు అర్హులు కారు.

**4.1 (బి) ఇంటర్మీడియట్ కోర్సు (గ్రూప్ -సి)**

| క్రమ సంఖ్య | ఇంటర్మీడియట్ కోర్సు | సబ్జెక్ట్ థియరీ కోడ్ | ప్రాక్టికల్ కోడ్ |
|---|---|---|---|
| 1 | ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ & ఎడ్యుకేషన్ | 404 | 604 |
| 2 | అప్పరల్ ఫ్యాషన్ డిజైనింగ్ | 426 | 626 |
| 3 | కంప్యూటర్ సైన్స్ | 430 | 630 |
| 4 | హోటల్ ఫ్రంట్ ఆఫీసు ఆపరేషన్ | 460 | 660 |
| 5 | సాయిల్ అండ్ ఫెర్టిలైజర్ మేనేజ్‌మెంట్ | 462 | 662 |
| 6 | పెయింటింగ్ | 332 | 632 |

సూచన – ఇంటర్మీడియట్ గ్రూప్ – సి నుండి వృత్తి విద్యాకోర్సులను ఎంచుకొన్న విద్యార్థులు ఒకేషనల్ జూనియర్ కాలేజీల్లోనే ప్రవేశాన్ని పొందాలి. వారు థియరీతోపాటు ఓజెటి (ఆన్ జాబ్ ట్రైనింగ్) కూడా తప్పనిసరిగా 8 వారాలపాటు హాజరై ఓజెటి సర్టిఫికెట్‌ను పొందాలి, మరియు పై వృత్తి విద్యా కోర్సులకు థియరీ మరియు ప్రాక్టికల్ ఎగ్జామ్స్ విడివిడిగా నిర్వహించబడును. పరీక్షఫీజును కూడ థియరీ ప్రాక్టికల్స్‌కి విడివిడిగ చెల్లించవలెను. థియరీ మరియు ప్రాక్టికల్ ఎగ్జామ్స్‌లో విడివిడిగ 35% మార్కులతో ఉత్తీర్ణత పొందవలెను.

| CONTACT DETAILS OF TELANGANA RSETIs | | | | | | |
|---|---|---|---|---|---|---|
| **Sl. No** | **Bank** | **RSETI Location** | **Covering Districts** | **Director** | **Contact No & E-mail** | **RSETI** |
| 1 | UBI | SIDDIPET | Siddipet | Shri Gemunayak Rathod | (O)08457-225944 (M)96663 32254 abrsetidpt@gmail.com | Old |
| 2 | UBI | MUCHINTAL | Rangareddy, Mechal | Shri Surendra Babu | (M)94947 44906 Ab.sbt.hyd.vti@gmail.com | Old |
| 3 | UBI | PEDAPALI | Pedapalli | Shri Rakesh | (M)91770 94246 | New |
| 4 | UBI | WANAPARTHI | Wanaparthy | Shri Anil Kumar | (M)79816 84174 (O) ubirsetiwanaparthy@gmail.com | New |
| 5 | UBI | MANCHIRYAL | Manchiryal | Shri Ashish Warle | (M)98909 93796 (O) rsetimancherial@gmail.com | New |
| 6 | UBI | JAGITYAL | Jagityal | Shri M Bapu | (M)97042 37444 ubirsetijagtial@gmail.com | New |
| 7 | UBI | GADWAL JOGULAMBA | Gadwal Jogulamba | Shri Srinivas Naik | (M)70957 85979 (O) unionrsetigadwal@gmail.com | New |
| 8 | UBI | RAJANNA SIRCILLA | Rajanna Sircilla | Shri GSR Krishna | (M)63018 90681 rseti.sircilla@gmail.com | New |
| 9 | SBI | ADILABAD (Utnoor) | Adilabad, Komuranbeem, Asifabad, Nirmal | Shri Mahammad Gouse | (O)08731 275270 (M)90005 18266 Rseti.utnoor.ap@gmail.com | Old |
| 10 | SBI | KARIMNAGAR | Karimnagar | Shri Sampath | (O)0878 2248313 (M)91009 90226 Rseti.krm.ap@gmail.com | Old |
| 11 | SBI | KHAMMAM | Khammam, Bhadradri | Shri Chandrasekhar | (O)08472 258557 (M)77999 99780 rseti.kham.ap@gmail.com | Old |
| 12 | SBI | NALGONDA | Nalgonda, Suryapet | Smt Siyaji Rai | (O)08682 230683 (F)08682 230683 (M)95996 64451 rseti.nlg.ap@gmail.com | Old |
| 13 | SBI | NIZAMABAD (Dichpalli) | Nizamabad (Dichpalli) | Shri Ravikumar | (O)08461 222428 (M)94408 28040 Rseti.nizma.ap@gmail.com | Old |
| 14 | SBI | RANGAREDDY (Chilkur) | Rangareddy, Vikarabad | Shri Mohammad Ali Khan | (O)08413 201086 (M)99635 62266 Rseti.chilkur@gmail.com | Old |
| 15 | SBI | HANUMAKONDA (Hasanparthi) | Hanumakonda, Jangaon, Jayashankar Bhupalpalli, Mahabubabad, Mulugu & Warangal | Shri B. Ravi | (O)08413 201086 (M)94934 73035 Rseti.wgl.ap@gmail.com | Old |
| 16 | SBI | MAHABUBNAGAR | Mahabubnagar, Narayanpet | Shri G Srinivas | (M)98490 69079 (O)08542 270394 sbirseti.mbnr@gmail.com | Old |
| 17 | SBI | SANGAREDDY | Sangareddy, Medak | Shri Rajesh Kumar | (O)81790 70900 rsetimedak@yahoo.com | Old |
| 18 | UBI | NAGARKURNOOL | Nagarkurnool | Shaik Javeed Ahmad | (M)94946 75667 ubirsetinagarkurnool@gmail.com | New |
| 19 | CNB | KAMAREDDY | Kamareddy | K. Amar Singh | (M)90007 93316 | New |
| 20 | CNB | YADADRI BHUVANAGIRI | Yadadri Bhuvanagiri | Bhukya Kishan Nayak | (M)99496 30607, 63033 25788 | New |

## 4.3 Rural Self Employment Training Institutes (RSETIs)

| Sector Name | Skill Course | Key Details |
|---|---|---|
| Agriculture & Allied | Mushroom Cultivation | * Eligibility: Rural youth aged 18-50 years<br><br>* Training Duration: 6-60 Days<br><br>* Free food & accommodation, study material, assessment & certification<br><br>* 70% Practical training and field visits<br><br>* Personality development skills along with technical skills<br><br>* Special training sessions through behavioral games<br><br>* Bank loan facility for self-employment<br><br>For details contact: 0866-2951144, Visit: www.rseti.in |
| | Essentials of Honey Production and Value Addition | |
| Agriculture & Horticulture | Commercial Horticulture | |
| | Essentials of Vegetable Farming and Nursery Management | |
| Apparel & Fashion | Tailor - Elective 1: Women's Garments | |
| | Tailor - Elective 2: Men's Garments | |
| Automotive | Two Wheeler Mechanic | |
| Automotive & EV Technology | Electric Vehicle Assembly Operator | |
| Automotive & Transport | LMV Owner Driver | |
| Banking & Financial Services | Business Correspondent & Business Facilitator | |
| Beauty & Wellness | Junior Beauty Practitioner (Laghu Udyami) | |
| Electrical | House Wiring | |
| Electrical Repair Services | Electric Motor Rewinding & Repair Services | |
| Electronics & Security Systems | Installation & Servicing of CCTV Camera, Security Alarm & Smoke Detector | |
| Electronics Repair | Cellular Phone Repair and Service | |
| Fashion Accessories & Handicrafts | Essentials of Making Creative Jewellery | |
| Food Processing | Basics of Papad, Pickles and Masala Powder Making | |
| Food Processing & Hospitality | Laghu Udyami (Fast Food Stall) | |
| Handicrafts & Home Enterprise | Basics of Homemade Agarbatti Making | |
| Handicrafts & Micro Enterprise | Basics of Candle Making | |
| Information Technology (IT) | Computer Hardware and Networking | |
| Livestock Management | Animal Rearing (Laghu Udyami) - Elective 4 Sheep (RPL-4) | |
| Mechanical Services | Refrigeration and Air-conditioning | |
| Media & Creative Services | Laghu Udyami (Photography and Videography) | |
| Traditional Arts & Crafts | Vastra Chitra Kala Laghu Udyami | |

# 5. పరీక్షల ప్రక్రియ మరియు మూల్యాంకనము

**5.1 పబ్లిక్ పరీక్షలు**

ఎస్.ఎస్.సి/ ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) పబ్లిక్ పరీక్షలు సంవత్సరంలో రెండుసార్లు ఏప్రిల్/మే మరియు అక్టోబర్/నవంబర్‌లలో తెలంగాణ ఓపెన్ స్కూల్ నిర్ణయించిన తేదీలలో నిర్వహించబడతాయి. ఈ విద్యా సంవత్సరం మొదటి పబ్లిక్ పరీక్ష మే లో నిర్వహించబడును.

i) పబ్లిక్ పరీక్షల రిజిస్ట్రేషన్

(ఎ) అభ్యాసకులు తెలంగాణ ఓపెన్ స్కూల్లో నమోదు అయిన తర్వాత మీరు ఎంచుకున్న కోర్సుకు ప్రతి సంవత్సరము అనగాకాల పరిమితి ఐదు (5) సంవత్సరాలు (తొమ్మిది పర్యాయాలు) ప్రతి అభ్యాసకుడు పరీక్ష రుసుమును www.telanganaopenschool.org / TG online లేదా mee-seva ద్వారా చెల్లించాలి.

(బి) అన్ని వివరాలు పేరు,తండ్రిపేరు, పుట్టిన తేదీ, సబ్జెక్టు,మీడియం మొదలగునవి పరీక్ష రుసుము చెల్లించిన రసీదుపై పేర్కొనబడతాయి. అభ్యాసకులు ఈ వివరాలన్నింటినీ ఆన్‌లైన్‌లో అడ్మిషన్ అందుబాటులోఉన్న సంబంధిత ఏఐ ద్వారా పరిశీలించుకోవాలి. ఫీజు చెల్లించిన రసీదును త్వరగా ఏఐ కోఆర్డినేటర్‌కు సమర్పించాలి.

(సి) అభ్యాసకులు తెలుసుకో వలసినది ఏమనగా అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు చెల్లించిన తర్వాత పుట్టిన తేదీ, మీడియం, సబ్జెక్టు మరియు గ్రూపులను మార్చుకొనుటకు అవకాశం లేదు.

(డి) అభ్యాసకులు వార్షిక పరీక్షల హాల్ టికెట్‌పై ముద్రించబడిన సబ్జెక్టు, మీడియం, గ్రూపులో మాత్రమే వార్షిక పరీక్షల పరీక్షలకు హాజరు కావలసి ఉంటుంది.

(ఇ) వార్షిక పరీక్షల చీఫ్ సూపర్డెంట్, ఏఐ కోఆర్డినేటరు నామినల్ రోల్ లేదా హాల్‌టికెట్ లోని పుట్టిన తేదీ, సబ్జెక్టు, మీడియం మరియు గ్రూపులను రాష్ట్రకార్యాలయ సంచాలకుల లిఖితపూర్వక అనుమతి లేకుండా మార్పులు చేర్పులు చేయుటకు అవకాశం లేదు.

ii) పరీక్ష ఫీజు అపరాధరుసుముతో

(ఎ) అభ్యాసకులు ఎవరైనా ప్రకటించిన తేదీలలో ఫీజు చెల్లించక వీలు లేనట్లయితే వారు పరీక్ష ఫీజుతో పాటు అపరాధరుసుముతో కలిపి చెల్లించవచ్చు.

(బి) ఎస్.ఎస్.సి./ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) లేటు ఫీజు తేదీల తర్వాత పరీక్షల రిజిస్ట్రేషన్ (తత్కాల్) అభ్యాసకులు అన్ని అర్హతలు ఉండి నిర్ణయించినటువంటి పరీక్షఫీజు తేదీలలో (అపరాధరుసముతో) చెల్లించక పోయినట్లయితే వారు తత్కాల్ స్కీం క్రింద పరీక్ష ఫీజుతో పాటు ఎస్.ఎస్.సి. రూ. 500/– మరియు ఇంటర్మీడియట్ కోర్సుకు రూ. 1000/– అదనంగా చెల్లించాలి. పరీక్షఫీజు తేది గడువు ముగిసిన తర్వాత అభ్యాసకుడు ఫీజు చెల్లించుటకు అవకాశము లేదు.

(సి) అభ్యాసకులు పరీక్ష ఫీజు చెల్లించిన తర్వాత తిరిగి వాపసు ఇవ్వడం గానీ, వేరొక పరీక్షకు సర్దుబాటు చెయ్యడం గానీ జరగదు.

## 5.2 క్రెడిట్ అక్యుమిలేషన్

### (ఎ) ఎస్ఎస్‌సి/ ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) కోర్సు

మీరు అడ్మిషన్ పొందిన ఐదు సంవత్సరాలలో తొమ్మిది పర్యాయాలు జరిగే పబ్లిక్ పరీక్షలకు హాజరు కావచ్చు. మొత్తం ఐదు సబ్జెక్టులు ఉత్తీర్ణులు అయ్యేంత వరకు ముందుగా పాసైన సబ్జెక్టుల మార్కులను జమచేసి మొత్తం ఐదు సబ్జెక్టుల మార్కులతో సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. సందర్భాన్ని బట్టి అవసరమనుకుంటే తెలంగాణ ఓపెన్ స్కూల్ సబ్జెక్టుల సిలబస్‌ను మార్పుచేసే అవకాశం ఉంటుంది. ఆ సమయంలో మీరు ఓపెన్ స్కూల్ తీసుకొనే నిర్ణయానికి కట్టుబడి వుండవలెను.

### బి) ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులలో పార్ట్ క్రెడిట్

ఎస్.ఎస్.సి./ ఇంటర్మీడియట్ కోర్సు సబ్జెక్టులలో థియరీ మరియు ప్రాక్టికల్స్‌ను ఒకే యూనిట్‌గా పరిగణించబడతాయి. ఈ రెండింటి సగటు మార్కుల ఆధారంగానే పాస్‌ను నిర్ణయించడం జరుగుతుంది. అందువలన మీరు థియరీ పరీక్ష మరియు ప్రాక్టికల్స్ తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుంది. మరియు థియరీ, ప్రాక్టికల్స్‌కు పరీక్ష రుసుము విడివిడిగా చెల్లించాలి. హాల్‌టికెట్లు కూడా విడివిడిగా జారీ చేయబడతాయి. ఇంటర్ (టాస్) ప్రాక్టికల్ పరీక్ష రుసుము చెల్లించినచో పరీక్షలకు  చెల్లించినచో హాల్‌టికెట్ నిలిపివేయబడును. దీనికి సంబంధించి వివరాలు సెక్షన్ 5,6 లో పొందుపర్చడం జరిగింది.

## 5.3 మార్కులను మెరుగుపర్చుకోవడం

ఫెయిల్ అయిన అభ్యాసకులు తాము పాసైన సబ్జెక్టులలో మార్కులను మెరుగు పరచుకొనుటకై మరోమారు దరఖాస్తు చేసుకొని పరీక్ష రాయడానికి తెలంగాణ ఓపెన్ స్కూల్ అవకాశం ఇస్తుంది. ఈ అవకాశాన్ని అభ్యాసకుడు రిజిస్ట్రేషన్ అయిన ఐదు సంవత్సరాల కాలపరిమితిలో ఒకసారి మాత్రమే వినియోగించుకోవలెను.

థియరీ మరియు ప్రాక్టికల్స్ సబ్జెక్టులలో ఉత్తీర్ణతకు కనీసం 35% మార్కులు సాధించాలి. ఎస్.ఎస్.సి. కోర్సుకైతే ప్రతి సబ్జెక్టుకు రూ. 200/- పరీక్ష ఫీజు చెల్లించాలి.

**ఇంటర్మీడియట్**

ఇంటర్మీడియట్ కోర్సుకైతే ప్రతి సబ్జెక్టుకు రూ. 350/- పరీక్ష ఫీజు చెల్లించి మొదటి పరీక్షకు హాజరైన విధంగానే ఇంప్రూవ్‌మెంట్ పరీక్షలకు కూడా హాజరు కావల్సి ఉంటుంది. ప్రాక్టికల్ ఉన్న సబ్జెక్టులకు, ప్రాక్టికల్ పరీక్ష ఫీజు కూడా చెల్లించవలసి ఉంటుంది.

ప్రాక్టికల్స్ ఉన్న సబ్జెక్టులలో మార్కులలో మెరుగు కోరేవారు థియరీ మరియు ప్రాక్టికల్ పరీక్షలకు హాజరు కావల్సి ఉంటుంది. మీరు మెరుగు కోరి హాజరైన సబ్జెక్టుల గతపరీక్షలో సాధించిన మార్కులను, ప్రస్తుతం సాధించిన మార్కులను పరిశీలించి రెండింటిలో ఏ మార్కులు అధికంగా ఉంటే వాటినే తెలంగాణ ఓపెన్ స్కూల్ పరిగణనలోకి తీసుకుంటుంది. అయితే ఎస్.ఎస్.సి/ఇంటర్మీడియట్‌లో ఇది ఫెయిల్ అయిన అభ్యర్థులకు మాత్రమే వర్తిస్తుంది.

అన్ని సబ్జెక్టులలో పాసైన అభ్యర్థులు, వారి మార్కులను మెరుగుపరచుకోవాలనుకుంటే, వారు పొందిన "పాస్ సర్టిఫికెట్"ను తెలంగాణ ఓపెన్ స్కూల్‌కు ఇచ్చివేయాలి. దానితో వారి ఉత్తీర్ణత రద్దు అయిపోతుంది. వారు తిరిగి మొత్తం అన్ని సబ్జెక్టులకు పరీక్ష వ్రాయవలసి ఉంటుంది. రెండవసారి పొందిన మార్కులు మాత్రమే పరిగణనలోనికి తీసుకోబడతాయి.

**5.4 i) మార్కుల పత్రం మరియు మైగ్రేషన్ కమ్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్‌ల జారీ**

పరీక్షా ఫలితాలు వెలువడిన తర్వాత మీకు ఎఐ ద్వారా మార్క్‌షీటు అందజేయబడుతుంది. పరీక్షల్లో ఉత్తీర్ణులయిన వారికి మాత్రమే మైగ్రేషన్ కమ్ ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్స్ అందజేయబడతాయి.

ఉత్తీర్ణులైన అదనపు సబ్జెక్ట్‌కు ఏ విధమైన సర్టిఫికెట్ ఇవ్వబడదు. కేవలం మార్కుషీట్ మాత్రమే ఇవ్వబడుతుంది.

తెలంగాణ ఓపెన్ స్కూల్ మీకు ఎస్.ఎస్.సి./ ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) పాస్ సర్టిఫికెట్‌ను జారీ చేసేంత వరకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసి ఉంటుంది.

**టేబుల్- 5(ఎ) ఎస్.ఎస్.సి. (తెలంగాణ ఓపెన్ స్కూల్) పరీక్ష ఫీజు మరియు ఇతర ఫీజులు**

## 5.5. పరీక్ష ఫీజు మరియు ఇతర ఫీజులు క్రింద ఇచ్చిన వివరాల ప్రకారం చెల్లించవలసి ఉంటుంది.

| | | |
|---|---|---|
| 1. | పరీక్ష ఫీజు | |
| | పరీక్ష ఫీజు | రూ. 100/- ప్రతి సబ్జెక్టుకి |
| | ప్రాక్టికల్‌కి అదనపు ఫీజు (థియరీ మరియు ప్రాక్టికల్ ఉన్న సబ్జెక్టులకు) | రూ. 100/- ప్రతి సబ్జెక్టుకి |
| | టి.ఓ.సి. ఫీజు | రూ. 200/- ప్రతి సబ్జెక్టుకి |
| | ఆలస్య పరీక్ష ఫీజు | రూ. 25/- ప్రతి సబ్జెక్టుకి |
| | మొదటి ఆలస్య రుసుము దాటిన తరువాత | రూ. 50/- ప్రతి సబ్జెక్టుకి |
| | మార్కుల ఇంప్రూవ్‌మెంట్ కొరకు (పాసైన తరువాత) పరీక్ష ఫీజు | రూ. 200/- ప్రతి సబ్జెక్టుకి |
| 2. | **ఇతర ఫీజులు** | |
| | సర్టిఫికెట్ తాలూకు డూప్లికేట్ కాపీ | రూ. 1000/- |
| | మార్క్‌షీట్ తాలూకు డూప్లికేట్ కాపీ | రూ. 250/- |
| | డూప్లికేట్ గుర్తింపు కార్డు | రూ. 50/- |
| | జవాబు పత్రాల పున:గణన | రూ. 350/- ప్రతి సబ్జెక్టుకి |
| | జవాబు పత్రాల పున:పరిశీలన | రూ. 1200/- ప్రతి సబ్జెకుకి |
| | స్క్రైబ్ (ఫర్ విజువల్లీ చాలెంజ్డ్) | రూ. 50/- (ప్రతి సెషన్‌కు) |
| | సర్టిఫికెట్ వాస్తవికత నిర్ధారణ (Genuineness of Pass Certificate) | రూ. 300/- (ప్రైవేట్ సెక్టర్ వారికి మాత్రమే) |
| | పాస్ సర్టిఫికెట్ సవరణకు ఫీజు | రూ. 1000/- |
| | మైగ్రేషన్ సర్టిఫికెట్ కమ్ టి.సి./డూప్లికేట్ మైగ్రేషన్ కమ్ టి.సి. | రూ. 500/- |
| | డూప్లికేట్ టి.సి. మరియు మైగ్రేషన్ సర్టిఫికెట్ | రూ. 500/- |

Note : Differently abled learners are eligible for fee concession in Examination fee in terms of G.O Ms.No. 27 SE (Prog - II), Dt. 07.11.2022. The Learners have to enter disability codes as per he said G.O. only (Refer Appendix - D)

| టేబుల్ 5 (బి) ఇంటర్మీడియట్ (తెలంగాణ ఓపెన్ స్కూల్) పరీక్ష ఫీజు మరియు ఇతర ఫీజులు | | |
|---|---|---|
| 1. | పరీక్ష ఫీజు | |
| | పరీక్షఫీజు | రూ. 150/- ప్రతి సబ్జెక్టుకి |
| | ప్రాక్టికల్‌కి అదనపు ఫీజు | |
| | (థియరీ మరియు ప్రాక్టికల్ ఉన్న సబ్జెక్టులకు) | రూ. 150/- ప్రతి సబ్జెక్టుకి |
| | టి.ఓసి. ఫీజు | రూ. 300/- ప్రతి సబ్జెక్టుకి |
| | టి.సి. మరియు మైగ్రేషన్ సర్టిఫికేట్ ఫీజు | రూ. 300/- |
| | ఆలస్య పరీక్ష ఫీజు (నిర్ణయించిన గడువు దాటిన తరువాత) | |
| | మొదటి ఆలస్య రుసుము | రూ. 25/- ప్రతి సబ్జెక్టుకి |
| | మొదటి ఆలస్య రుసుము దాటిన తరువాత | రూ. 50/- ప్రతి సబ్జెక్టుకి |
| | ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫీజు ఇంటర్మీడియట్ | |
| | (టాస్) పాసయిన తరువాత | రూ. 350/- ప్రతి సబ్జెక్టుకి |
| 2. | ఇతర ఫీజులు | |
| | సర్టిఫికెట్ తాలూకు డూప్లికేట్ కాపీ | రూ. 1200/- |
